


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


## విద్యుత్ చార్జీలు మరింత తగ్గిస్తాం




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 5 | సోమవారం 05 - 01 -2026 | పేజీలు : 12 | వెల-3


# ఏపీ ప్రాజెక్ట్ అడ్డుకునేందుకు తెలంగాణ సీఎం రేవంత్ ప్లాన్..



గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం – నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం పోరాటాన్ని ఉధృతం చేసింది. ఎటువంటి అనుమతులు లేకుండా ఏపీ చేపడుతున్న ఈ విస్తరణ పనులను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కీలక పిటిషన్ సోమవారం అత్యున్నత న్యాయస్థానంలో విచారణకు రానున్న నేపథ్యంలో, తెలంగాణ సర్కార్ న్యాయపరమైన వ్యూహాలకు పదును పెట్టింది.

**ముంబైలో న్యాయ నిపుణులతో సీఎం భేటీ** ఈ కేసులో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ముంబైలో పర్యటించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీని కలిసి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సోమవారం జరగనున్న విచారణలో తెలంగాణ తరపున వినిపించాల్సిన

# యువతే దేశ భవిష్యత్తు రూపకర్తలు: గవర్నర్



ధైర్యం, పట్టుదల, సంకల్పంతో దేశాన్ని మార్చే శక్తి యువతకు ఉందని గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అభిప్రాయపడ్డారు. ఆదివారం లోక్‌భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో జాతీయ యువజనోత్సవంలో పాల్గొననున్న యువతతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. రాష్ట్రానికి చెందిన బృందం... వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్–2026 కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తుకు యువతే రూపకర్తలని, వికసిత్ భారత్–2047 దిశగా దేశం సాగిస్తున్న ప్రయాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువజన సర్వీసుల కమిషనర్ ఎస్.భరణి, గవర్నర్ జాయింట్ సెక్రటరీ పి.ఎస.సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా



రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తానేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య
రేవంత్ వ్యాఖ్యలతో చెలరేగిన దుమారం
కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు వివరిస్తానన్న సీఎం చంద్రబాబు

# 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం: ప్రధాని మోదీ

వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్
క్రీడాకారులను ఉద్దేశించి వర్చువల్ గా ప్రసంగించిన ప్రధాని మోదీ
భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు



# హరీశ్ రావును మరోసారి టార్గెట్ చేసిన కవిత



మాజీ మంత్రి హరీశ్ రావుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు
ఒక్క మాటకే అసెంబ్లీని బహిష్కరించడం సరికాదని వ్యాఖ్య
హరీశ్ పార్టీలో సొంతంగా గ్రూపు తయారు చేస్తున్నారని ఆరోపణ
కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని విమర్శ
కర్ణాటక ప్రాజెక్టులపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం...

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం తొలిసారి విమానం ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఏ320 కమర్షియల్ వ్యాలిడేషన్ ఫ్లైట్



భోగాపురం ఎయిర్‌పోర్టులో విజయవంతంగా తొలి విమానం ల్యాండింగ్
ఢిల్లీ నుంచి వచ్చిన విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అధికారులు
రన్‌వే, సిగ్నలింగ్ వ్యవస్థలను పరీక్షించేందుకు ట్రయల్ రన్ నిర్వహణ
2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్న మంత్రి లోకేశ్
వచ్చే 4-5 నెలల్లో సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు

# మా పునాది వల్లే ఈ మైలురాయి భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్



విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని,

భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్‌పై స్పందించిన జగన్
ఇది ఏపీ అభివృద్ధిలో ఒక మైలురాయి అని వ్యాఖ్య
మా హయాంలోనే భూసేకరణకు రూ. 960 కోట్లు ఖర్చు చేశామని వెల్లడి
వేగవంతమైన అనుమతులతో పనులకు బలమైన పునాది వేశామంటూ ట్వీట్




- కాంట్రాక్టర్లతో ఇంజనీరింగ్ అధికారుల మిలాఖత్ !
- ఈఎండీ లేకుండా పనుల అప్పగింత

# నిబంధనలకు విరుద్ధంగా 'సుడా' టెండర్లు

శాతవాహన అర్బన డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) నిధులతో చేపట్టనున్న పనులకు ఇటీవల నిర్వహించిన టెండర్లలో గోల్‌మాల్ జరిగిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నవంబరు 15న 5.63 కోట్ల అంచనా విలువలతో 57 అభివృద్ధి పనులకు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు ఈ1/డిబి/ఎంసికె/8201/241/25–26/15.1 1.2025 టెండర్లు పిలిచారు. అదేనెల 27 వరకు టెండర్ల స్వీకరణకు గడువు విధించారు. ఆయా పనులను చేజిక్కించుకునేందుకు కాంట్రాక్టర్లు పోటీపడ్డారు. నిబంధనల మేరకు సీటీఎనలోని మొత్తం పనుల్లో 15 శాతం ఎస్సీ, ఆరు శాతం ఎస్టీలకు, మూడు శాతం పనులను ఒడ్డెర సంఘాల కాంట్రాక్టర్లకు రిజర్వ్ చేశారు. మిగిలిన పనులను జనరల్ కేటగిరీలో చేర్చి బిడ్స్‌ను ఆహ్వానించారు.

# ఏపీ ప్రాజెక్ట్ అడ్డుకునేందుకు తెలంగాణ సీఎం రేవంత్ ప్లాన్..

వాదనలపై సుదీర్ఘంగా చర్చించారు. ఏపీ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న పనులను కోర్టు దృష్టికి తీసుకురావాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి.. ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ చేస్తున్న ఉల్లంఘనలు, పర్యావరణపరమైన ముప్పులు, చట్టపరమైన లోపాలకు సంబంధించిన అన్ని ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

**రిట్ పిటిషన్‌లోని ప్రధానాంశాలు** పోలవరం ప్రాజెక్టును మొదట నిర్ణయించిన రూపానికి భిన్నంగా మార్చి, దానిని బనకచర్ల లేదా నల్లమల సాగర్‌కు లింక్ చేయడాన్ని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో తెలంగాణ ఈ క్రింది అంశాలను ప్రధానంగా ప్రస్తావించింది. అనుమతులు లేకుండా పోలవరం నుంచి నీటిని తరలించేలా చేపడుతున్న విస్తరణ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీకి ఆదేశాలివ్వాలని కోరింది.

తొలుత ఆమోదించిన డిజైన్ల ప్రకారమే ప్రాజెక్టు ఉండాలని, దానికి అదనపు మార్పులు చేయడం చట్టవిరుద్ధమని తెలంగాణ స్పష్టం చేసింది. కేంద్రం తీరుపై అభ్యంతరం: తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా, నల్లమల సాగర్ ప్రాజెక్టు 'ప్రీ ఫిజిబులిటీ రిపోర్టులను' కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సరికాదని పేర్కొంది. నిధుల నిలిపివేత: కేంద్ర జల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం సిద్ధం చేస్తున్న డీపీఆర్ (ఖూ=) ప్రక్రియను ఆపాలని, ఈ ప్రాజెక్టులకు ఎటువంటి ఆర్థిక సాయం లేదా పర్యావరణ అనుమతులు ఇవ్వకూడదని తెలంగాణ విన్నవించింది.

**కీలక విచారణకు సర్వం సిద్ధం** కేంద్ర జల సంఘం (జఔజ), కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, గోదావరి నది యాజమాన్య బోర్డు (+=వీద్)లకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని తెలంగాణ కోరుతోంది. గోదావరి జలాల వినియోగంపై ఉన్న ఒప్పందాలను ఏపీ తుంగలో తొక్కుతోందని తెలంగాణ వాదిస్తోంది.

సోమవారం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పు లేదా ఆదేశాలు రెండు రాష్ట్రాల మధ్య జల జగడంలో అత్యంత కీలకం కానున్నాయి.

# నిబంధనలకు విరుద్ధంగా 'సుడా' టెండర్లు

శాతవాహన అర్బన డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) నిధులతో చేపట్టనున్న పనులకు ఇటీవల నిర్వహించిన టెండర్లలో గోల్‌మాల్ జరిగిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నవంబరు 15న 5.63 కోట్ల అంచనా విలువలతో 57 అభివృద్ధి పనులకు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు ఈ1/డిబి/ఎంసికె/8201/241/25-26/15.11.2025 టెండర్లు పిలిచారు. అదేనెల 27 వరకు టెండర్ల స్వీకరణకు గడువు విధించారు. ఆయా పనులను చేజిక్కించుకునేందుకు కాంట్రాక్టర్లు పోటీపడ్డారు. నిబంధనల మేరకు సీటీఎనలోని మొత్తం పనుల్లో 15 శాతం ఎస్సీ, ఆరు శాతం ఎస్టీలకు, మూడు శాతం పనులను ఒడ్డెర సంఘాల కాంట్రాక్టర్లకు రిజర్వ్ చేశారు. మిగిలిన పనులను జనరల్ కేటగిరీలో చేర్చి బిడ్స్‌ను ఆహ్వానించారు.

**జనరల్ కేటగిరీలో సిండికేట్** జనరల్ కేటగిరీలోని కొన్ని పనులకు టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు సిండికేట్ అయి పగిడీలు, పనులను పంచుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. మరికొన్ని పనులకు పోటీపడడంతో నిబంధనల మేరకు అంచనా రేట్ల కంటే తక్కువతో కోట్ చేసిన కాంట్రాక్టర్‌కు ఎల్‌వో ఇచ్చారు. తక్కువ లెస్‌తో కోట్ చేసిన కాంట్రాక్టర్లకు వర్క్ ఆర్డర్లు సీటీఎనలో తొమ్మిది పనులను ఎస్సీ కేటగిరీలకు రిజర్వు చేయగా ఎనిమిది పనులకు సంబంధించిన బిడ్స్‌ను ఓపెన చేసి వర్క్ఆర్డర్ ఇచ్చారు. మరో పనికి సంబంధించిన బిడ్‌లో నలుగురు కాంట్రాక్టర్లు పాల్గొనగా ముగ్గురి బిడ్స్‌ను మాత్రమే ఓపెన చేసి ఒకరిది పక్కన బెట్టారు. ఆయన వేసిన బిడ్‌ను కనీసం ఓపెన చేయకుండానే మిగిలిన ముగ్గురిలో 13.1శాతం లెస్‌తో వేసిన కాంట్రాక్టర్‌కు ఎల్‌వో ఇచ్చారు. బిడ్ ఓపెన చేయని కాంట్రాక్టర్ 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేయాల్సిన రోడ్డు పనులకు 31 శాతం అంచనా రేట్ల కంటే లెస్‌తో పని చేసేందుకు బిడ్ వేశారు. ఈ కాంట్రాక్టర్‌కు పని అప్పగిస్తే దాదాపు 18 శాతం అంటే ఏడు లక్షల రూపాయల మేరకు ప్రజాధనం ఆదా అయ్యేది. అలా కాకుండా 13.1 శాతం లెస్‌తో వేసిన వారికి పనులు అప్పగించి ఇంజనీరింగ్ అధికారి కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై నిబంధనలకు తిలోదకాలిచ్చారనే విమర్శలు వస్తునావి.

**నిబంధనలకు నీళ్లు** సీటీఎనలో మూడు పనులను ఎస్టీలకు రిజర్వు చేశారు. ఎస్టీ రిజర్వుడ్ కాంట్రాక్టర్లు నిబంధనల మేరకు ఒక పనికి ఈఎండీ లేకుండా బిడ్ వేసే అవకాశముంటుంది. ఒకటి కంటే ఎక్కువ పనుల్లో పాల్గొనాలనే వారు మాత్రం ఈఎండీతో బిడ్‌లో పాల్గొనాల్సి ఉంటుంది. ఇక్కడ మొత్తం మూడు పనులను ఈఎండీ లేకుండా టెండర్లలో పాల్గొన్న కాంట్రాక్టర్‌కు ఎల్‌వో ఇచ్చి నిబంధనలను తుంగలో తొక్కినట్లు చెబుతున్నారు.

**నగర పాలక సంస్థ టెండర్లలోనూ..** సుడా టెండర్లలోనే కాకుండా నగరపాలక సంస్థ టెండర్లలోనూ ఇంజనీరింగ్ అధికారులు వారికి నచ్చిన కాంట్రాక్టర్లతో మిలాఖత అయి నిబంధనలను పాటించకుండా బల్దియా, సుడా నిధులను దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండు, మూడు రోజుల క్రితమే ఇందుకు సంబంధించిన ఎల్‌వోలు జారీ చేశారని, టెండర్లు ఖరారు చేయడంలోనూ జాప్యం జరిగిందని చర్చించుకుంటున్నారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు నిర్వహిస్తున్న టెండర్లపై విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**సీఎం, కలెక్టర్, విజిలెన్సు అధికారులకు ఫిర్యాదు**

**- కాంట్రాక్టర్ రొడ్డ భరద్వాజ్** సుడా నిధులతో ఇటీవల నిర్వహించిన అభివృద్ధి పనుల టెండర్లలో ఎస్సీ రిజర్వుడ్ పనులకు నేడు బిడ్ వేశాను. అధికారులు ఆ బిడ్‌ను ఓపెన కూడా చేయలేదు. 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కొత్తపల్లి-కొక్కెరకుంట గ్రావెల్ రోడ్ పనులను చేసేందుకు 31శాతం లెస్‌తో టెండర్ వేశా. నా బిడ్‌ను ఓపెన చేయకుండా నాతోపాటు వేసిన మరో ముగ్గురు కాంట్రాక్టర్ల బిడ్స్‌ను ఓపెన చేసి 13.1 శాతం లెస్‌కు వేసిన కాంట్రాక్టర్‌కు ఎల్‌వో ఇచ్చారు. నిబంధనల మేరకు ఎవరు ఎక్కువ లెస్‌తో టెండర్ వేసే వారికే పని అప్పగించాల్సి ఉంటుంది. నాకంటే తక్కువ లెస్‌తో వేసిన వారికి పనులు అప్పగించారు. మున్సిపల్ ఈఈ, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అర్హులైన నాలాంటి వారికి నష్టం కలిగించడంతోపాటు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. సుడా నిధుల టెండర్లలో జరిగిన గోల్‌మాల్‌పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలంటూ ముఖ్యమంత్రి రేవంతరెడ్డికి, కలెక్టర్‌కు, విజిలెన్సు అధికారులకు, ఈఎనసి, ఎస్సీ, ఎస్టీ కమిషనకు ఫిర్యాదు చేశాను.

# వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ ( గ్రామీణ్ ) - విబి - జీ రామ్ జీ - 2025" పథకం గోడ పత్రికలను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి...

## నేడే (జనవరి 05) జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గ్రామసభల నిర్వహణ జిల్లా కలెక్టర్

వై ఎస్ ఆర్ కడపచీఫ్ బ్యూరో,జనవరి04:నంది పత్రిక వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ ( గ్రామీణ్ ) - విబి - జీ రామ్ జీ - 2025" పథకం పై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక గ్రామ సభలను ఈనెల 5న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల నందు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నందు వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ ( గ్రామీణ్ ) - విబి - జీ రామ్ జీ - 2025" పథకం నాకు సంబంధించిన గోడ పత్రిక లను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,డ్వామా పిడి ఆదిశేషారెడ్డి,డిపిఓ రాజ్యలక్ష్మి తో కలసి విడుదల చేశారు.



**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....** భారత ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జారీచేసినఆదేశానుసారం, "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ ( గ్రామీణ్ ) - విబి - జీ రామ్ జీ - 2025" పథకం యొక్క ఉద్దేశ్యం మరియు ప్రయోజనములు గురించి ప్రజలకు విస్తృతము గా అవగాహన కల్పించుటకు జనవరి 05 న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ ల యందు ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించడంజరుగుతుందని,ఈ కార్య క్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు గ్రామ ప్రజలు అందరు సదరు గ్రామసభల యందు పాల్గొని ఈ కార్యక్రమమును విజయ వంతం చేయవలెనని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఆ తొవ్వల మొదలైంది కవిత్వ నడక

నా తొలి కవితా సంపుటి 'తొవ్వ'. అప్పుడు సాహిత్యం అభ్యుదయ విప్లవ దశ నుంచి దళిత బహుజన వాదం దిశగా నడక సాగుతుంది. తెలంగాణ అస్తిత్వం మొగ్గ తొడుగుతున్న దశ కూడా అదే. 'తొవ్వ'లో ఈ పాయలు అన్నీ కనిపిస్తాయి. ఎక్కువగా కవిత్వం చదవడమే ఇష్టమైన నేను 1988 నుంచి అప్పుడప్పుడు రాసి దాసుకుంటున్నాను. బి.ఎస్.రాములుతో మాట్లాడుతున్న ఒక సందర్భంలో "నీవు రాస్తున్న కవిత్వం పుస్తకంగా వేయొచ్చు కదా" అన్నారు. అప్పుడే తలకాయలో ఈ 'తొవ్వ' పడ్డది. నిజానికి ఇది 40 పుటల చిన్న సంపుటి. ఉన్నవి 21 కవితలే కానీ ఆ రోజుల్లో బాగా పాపులర్ అయింది. ఇందులో "కనుకొనల నుంచి రాలుతున్న సముద్రం" అంటూ మొదలయ్యే 'నా తెలంగాణ పల్లె' కవిత ఆనాటి సామాజిక సంఘర్షణ నేపథ్యాన్ని ఆవిష్కరిస్తుంది. అట్లాగే 'బాలశిక్షలో దాచుకున్న నెమలికన్ను' కవిత తెలంగాణ పల్లె బాల్యాన్ని నెమరు వేస్తూ అందరిని తనలోకి తీసుకెళ్తుంది. ఆ 'తొవ్వ' నాకు ఇప్పటి 'జీవన తాత్పర్యం దాకా' ఒక ప్రధాన రహదారిగా మారింది. "నేను నడుస్తున్న దారి చెమట చుక్కల పరిమళం" అంటూ మొదలయ్యే కవిత 'తొవ్వ'. ఇదే పేరు బాగుంటదని సూచించింది జూకంటి జగన్నాథం. కరీంనగర్ కస్తూరి గ్రాఫిక్స్‌లో రాత ప్రతి నుంచి డీటీపీ పూర్తి అయింది. తర్వాత ముఖచిత్రం కవర్ డిజైను ముద్రణ కోసం హైదరాబాద్‌కు నవంబర్ 2001లో అల్లం నారాయణ వద్దకు వెళ్లాను. ఆయన నాకు జర్నలిజంలో రాత పూతలు నేర్పిన గురువు. అప్పటికే చిత్రకారుడు అక్బర్‌చే మట్టి రంగులతో ముఖచిత్రం పూర్తి చేపించి ఉంచారు. తర్వాత అల్లమన్న, నేను, అక్బర్ కలిసి అమీర్‌పేటలో డిజైనర్ లేపాక్షి వద్దకు వెళ్లాము. ముగ్గురం చాలాసేపు డిజైన్లు చూస్తూ గడిపాం. లేపాక్షి గారు అక్షరాలు బొమ్మ డిజైన్ పూర్తిచేసి బ్రోమైడ్‌లు (ఎక్స్ రే ఫిలింలాగా సన్నగా ఉంటాయి) తీసి ఇచ్చారు. నేను వాటిని తీసుకొని గుడిపాటి గారి ద్వార నారాయణగూడలో ఓం సాయి గ్రాఫిక్స్ ప్రెస్‌కి వెళ్ళాను. 1000 పుస్తకాల ఆర్డర్. గుడిపాటి దగ్గరుండి అచ్చు వేయించారు. వారం రోజుల తర్వాత 'తొవ్వ' చేతికి అందగానే ఎంత ఆనందమో అది ఇప్పుడు చెప్ప తరం కాదు. వెల పదిహేను రూపాయలే పెట్టాం. చాలావరకు అమ్ముడుపోయాయి. 260 పుస్తకాలు గ్రంథాలయ సంస్థనే తీసుకుంది. మా హుస్నాబాద్ 'నూతన సాహితి' ఈ పుస్తకాన్ని ప్రచురించింది. 2001 డిసెంబర్ 6,7 తేదీలలో ఢిల్లీలో జరిగే భారతీయ దళిత సాహిత్య అకాడమీ సభలకు వెళ్లాలని హుస్నాబాద్ నుంచి నేను, దార్ల రామచంద్ర నిర్ణయించుకున్నాం. బి.ఎస్. రాములు, శమ శ్రీ మల్లయ్య, అనిశెట్టి రజిత, విజయలక్ష్మి, వి.జి.ఆర్ నారగోని... మరికొందరు మిత్రులందరికీ కలిసి ఢిల్లీ వెళ్లాం.

# కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్) పనులను నిలిపివేశారని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించడం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. "నా మీద ఉన్న గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపేశారు" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వివాదంపై స్పందించారు. కృష్ణా జలాల విషయంలో అసలు ఏం జరిగిందో త్వరలోనే మీడియా ద్వారా అన్ని వాస్తవాలు వివరిస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు వివరణ తర్వాత ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం: ప్రధాని మోదీ

భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్-17 ఫిఫా వరల్డ్ కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు. వాలీబాల్ క్రీడ గొప్పతనాన్ని వివరిస్తూ.. ఇది కేవలం ఆట మాత్రమే కాదని, సహకారం, సమతుల్యత (బ్యాలెన్స్)తో కూడిన ప్రక్రియ అని మోదీ అభివర్ణించారు. బంతిని కింద పడకుండా గాలిలోనే ఉంచేందుకు చేసే ప్రయత్నంలో క్రీడాకారుల పట్టుదల కనిపిస్తుందన్నారు. 'టీమ్ ఫస్ట్' అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి 58 జట్లు పాల్గొంటున్నాయి. సుమారు 1,000 మందికి పైగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ టోర్నీ ద్వారా భారతీయ వాలీబాల్‌లో ఉన్న అత్యుత్తమ ప్రమాణాలు, క్రీడాస్ఫూర్తి వెలుగులోకి వస్తాయని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

# హరీశ్ రావును మరోసారి టార్గెట్ చేసిన కవిత

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సూర్యాపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయంపై హరీశ్ రావును లక్ష్యంగా చేసుకున్నారు. వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక మాట అన్నందుకే అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తారా అని కవిత ప్రశ్నించారు. "ఆ అంశంపై వాకౌట్ చేసి, మళ్లీ సభకు రావొచ్చు కదా? బీఆర్ఎస్‌లో హరీశ్ ఓ గ్రూపును తయారు చేస్తున్నారు. బయట సభలు పెడుతూ చట్టసభల్లో మాట్లాడే అవకాశాన్ని వదులుకోవడం సరైంది కాదు" అని ఆమె వ్యాఖ్యానించారు. హరీశ్ ధనదాహం కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టును మార్చారని, ఆయన నిర్ణయాలతో సాగునీటి ప్రాజెక్టులకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత విమర్శలు చేశారు. ప్రతిపక్షం లేని సభలో కృష్ణా జలాలపై ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. గత ప్రభుత్వాన్ని నిందించడంపై ఉన్న శ్రద్ధ, కృష్ణా నీటి వాటాలపై చర్చ జరపడంలో లేదని విమర్శించారు. తెలంగాణకు చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక చేపడుతున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదాను రద్దు చేయాలని, ఆల్మట్టి డ్యాం ఎత్తు తగ్గించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని కవిత డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా నీటి సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ఆమె ప్రశ్నించారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం...

విజయవంతంగా భోగాపురం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయింది. ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర అధికారులు ప్రయాణించారు. విమానాశ్రయం ప్రారంభానికి ముందు రన్‌వే, నావిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించేందుకు ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో, ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయి తుది దశకు చేరుకున్నట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలనేది నారా లోకేశ్ ఆలోచన అని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టంపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, ప్రధాని మోదీ దార్శనికతతో 2014-19 ఎన్డీఏ హయాంలో ప్రారంభించిన ఈ విమానాశ్రయం, 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్రను కొత్త శిఖరాలకు చేర్చుతుందని ధీమా వ్యక్తం చేశారు. సుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో జీఎంఆర్ సంస్థ పీపీపీ పద్ధతిలో ఈ ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దారు. రానున్న 4-5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# మా పునాది వల్లే ఈ మైలురాయి: భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్

విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్ స్పందిస్తూ, "మా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్ఠమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణం" అని వివరించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్టును భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించే బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యుత్ చార్జీలు మరింత తగ్గిస్తాం

రానున్న రోజుల్లో విద్యుత్ చార్జీలు మరింత తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడులోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమన్న హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు. సోలార్, విండ్, బయో విద్యుత్ రంగాల్లో 80 గిగావాట్ల విద్యుత్‌ను తక్కువ ధరకు తీసుకునే విధంగా అగ్రిమెంట్ చేసుకుంటున్నామన్నారు. సూర్యఘర్ పథకం కింద పేదలకు సౌర విద్యుత్ యూనిట్లు అందిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీలకు నూరుశాతం సబ్సిడీ, బీసీలకు అదనంగా రూ.50 వేలు సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. నూజివీడు మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మనసే మంత్రం



మనకున్న జ్ఞానేంద్రియాలు అయిదు, కర్మేంద్రియాలు అయిదు కదా! ఈ పది ఇంద్రియాలతోపాటు భగవంతుడు మనకు ప్రసాదించిన మరో ఇంద్రియం మనసు. అది కంటికి కనబడకుండానే అనేక ఇంద్రజాల మహేంద్రజాలాలను అనుభూతిలోనికి తెస్తుంది. సాక్షత్తు పరమశివుడినే ద్వంద్వయుద్ధంలో జయించి, పాశుపతాస్త్రాన్ని వరంగా పొందిన అర్జునుడిని సైతం ఃకృష్ణా! నా శరీరం వణుకుతున్నదిబీ నాలుక పిడచకడుతోంది... కళ్లు బైర్లు కమ్ముతున్నాయి... గాండీవం చేతినుంచి జారిపోతున్నదిః అనేట్లుగా బలహీనుడిని చేసింది అతడి మనసే! ఉత్తరగోగ్రహణ సమయంలో అర్జునుడి వైపు ఒక్క ఉత్తరకుమారుడు మాత్రమే ఉండగా– కౌరవుల వైపున భీష్మ ద్రోణ కృప అశ్వత్థామ దుర్యోధన దుశ్శాసన కర్ణాది కురువృద్ధులు, గురువృద్ధులు అందరూ ఉన్నారు. ఆనాడు ఆ వీరాధివీరులనందరినీ ఒకే ఒక్క అస్త్రంతో మూర్ఛిల్లజేసేంత గుండెధైర్యాన్ని అర్జునుడికి ఇచ్చిందీ అతడి మనసే! సాగితే బండిబీ సాగకపోతే మొండిః అనేది మనసుకున్న లక్షణం. అది ఉత్సాహంగా ఉన్నదా, మనిషిని నక్షత్రమండలం దాకా పెంచగలదు. పిరికితనం ముసిరిందా, పాతాళలోకందాకా కుంగదీయగలదు. మనిషిని గుడిగోపురంలాగా, గిరిశిఖరంలాగా నిటారుగా నిలబెట్టగలది మనసే! కూకటివేళ్లతో సహా కూలిపోయిన వృక్షంలాగా నేలమీద పడవేయగలదీ మనసే! పురాణాలను దాటి వర్తమానంలోకి వద్దాం! మనకందరికీ అనుభవంలో ఉన్న విషయమే! మన అబ్బాయి– పది పదకొండు సంవత్సరాలవాడు మనం ఇంట్లో లేని సమయంలో సైకిల్ వేసుకొని బజారుకు వెళ్లాడు. ఇంటికి రాగానే మనకు ఆ సంగతి తెలిసింది. అంతే! గుండెలో గుబులు మొదలు... ఃబజారులోనా బండ్ల రద్దీ ఎక్కువ. వీడా పసివాడు, బండిని జాగ్రత్తగా నడుపుతాడో లేదో! మనం జాగ్రత్తగా ఉన్నంత మాత్రాన సరిపోదాయె. అవతలి బండివాడు కూడా జాగ్రత్తగా ఉండాలి కదా! వాడు వీడి మీద పడితే! బతుకంతా వైకల్యమే కదా!...ః ఈ ఆలోచనలకు అంతు ఉండదు. ఆలోచిస్తున్నంతసేపూ గుండె దడదడ. గమ్మత్తు ఏమిటంటే ఇప్పటివరకూ మన పిల్లవాడికి జరిగిన ప్రమాదమేమీలేదు. ఆ ప్రమాదాలన్నీ మన మనసులోనే, మన ఊహలలోనే జరిగి మనకు నరకాన్ని చూపిస్తాయి. ఇంతలో మన మిత్రుడు వస్తాడు. విషయం తెలుసుకొంటాడు. అతడు తెలుసుకొనే దాకా ఎందుకు? మనమే చెబుతాం. అతగాడు అంతా విని నవ్వుతాడు. ఃఒరే! మీవాడు మా ఇంటికే వచ్చాడురా! మా వాడితో ఆడుకొంటున్నాడుః అని చెబుతాడు. ఇప్పుడు చూడండి. మన ఆవేదన అంతా అరక్షణంలో అదృశ్యం. ఒకరాత్రి వేళ మనం ఆదమరచి గాఢంగా నిద్రపోతున్నాం. పెద్దపాము ఒకటి మన పొట్టమీదుగా జరజరా పాకుతూ వెళ్లిపోయింది. మనకు కించిత్తయినా భయం కలిగిందా? లేదు! మరొకరోజున బల్లిపిల్ల ఒకటి ఃటపీమని మన ఒడిలో పడ్డది. చూశాం. ఏమైంది? గుండె అదిరిపోయింది. పాము మన మీదుగా వెళితే ప్రశాంతంగా నిద్రపట్టడమేమిటి? బల్లిపిల్ల మీదపడితే గుండె అదరటమేమిటి? అంటే– పాము సంగతి మన మనసుకు తెలియదు. బల్లి సంగతి తెలిసింది. ఇదే తేడా! మన మనస్సు ఇంద్రజాలికుడి సంచీ. అందులో ఉండని వస్తువు ఉండదు. ఉండని విషయమంటూ ఉండదు. భయం, ధైర్యం, దిగులు, ఆనందం, ఆందోళన, ప్రశాంతత, ఆశ, తృప్తి– అదీ ఇదీ ఏమిటి? అన్నీ ఆ సంచీలోనే ఉంటాయి. హాయిగా నిద్రపోతుంటాయి. దేన్ని మేల్కొలిపితే అది మేల్కొని, మనకు దుఃఖాన్నో ఆనందాన్నో కలిగిస్తుంటుంది. మనమందరమూ ఈ విషయాన్ని తెలుసుకొని మనసులోని అవలక్షణాలనన్నింటినీ జోకొట్టి నిద్రపుచ్చుదాం. ఆనందాన్ని, ధైర్యాన్ని సంతృప్తినే మేల్కొలుపుదాం. బయటకు తీద్దాం. వాటి తాలూకు ఆనందాన్ని అనుభవిద్దాం! ఆ అనుభూతులను ఇతరులకు పంచిపెడదాం. అప్పుడు మన మనసు మనకొక వరమే అవుతుంది.

సేకరణ: పి.వి. సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

# పథకాల ఆవశ్యకతను ప్రజలకు వివరించండి



## సామాజిక మాధ్యమాల ప్రభావకులతో కమిషనర్ పి.విశ్వనాథ్ ఎల్ఆర్యస్, బిపియస్, ఎస్ఐఆర్లలపై అవగాహన

కర్నూలు నంది పత్రిక.... నగరంలో అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్యస్), బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బిపియస్) పథకాల ఆవశ్యకతను సామాజిక మాధ్యమాల ద్వారా స్పష్టంగా ప్రజలకు వివరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సామాజిక మాధ్యమాల ప్రభావకులకు సూచించారు. ఆదివారం నగరంలోని సామాజిక మాధ్యమాల ప్రభావకులకు నగరపాలక కార్యాలయంలో ఎల్ఆర్యస్, బిపియస్ పథకాలతో పాటు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐర్ ఉ సర్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆధునిక సమాచార వ్యవస్థలో సమాజాన్ని వేగంగా అనుసంధానించే వేదికగా సామాజిక మాధ్యమాలు శక్తివంతంగా మారాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి స్పష్టత తీసుకురావచ్చని తెలిపారు. ఎల్ఆర్యస్ ద్వారా అనధికార లేఔట్లను, బిపియస్ ద్వారా అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు చేసుకుంటే జరిమానా తక్కువగా ఉంటుందని, గడువు దాటితే ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచడంలో సామాజిక మాధ్యమాల ప్రభావకులు కీలక పాత్ర పోషించాలని కోరారు. అలాగే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐర్ ఉ సర్) ద్వారా ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, లోపాల్లేని విధంగా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. కర్నూలు నియోజకవర్గ పరిధిలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, 2002 సంవత్సరంలో నిర్వహించిన ఇంటెన్సివ్ రివిజన్ నాటి ఓటర్ల జాబితాను, ప్రస్తుతం ఉన్న 2025 ముసాయిదా ఓటర్ల జాబితాతో సరిపోల్చే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. బిఎల్వోలు ఐడి కార్డులతోనే ఓటర్ల వద్దకు వస్తారని, ఎలాంటి ఓటిపిలు అడగరని స్పష్టం చేశారు. ఎల్ఆర్యస్, బిపియస్ పథకాలను నగర ప్రజలు సత్వరమే ఉపయోగించుకునేలా, అలాగే ఎస్ఐర్ ప్రక్రియలో బిఎల్వోలు ఓటర్ల వద్దకు వచ్చినప్పుడు సహకరించి అవసరమైన వివరాలు అందించేలా సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కమిషనర్ ప్రభావకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, ప్లానింగ్ కార్యదర్శి అనంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కర్నూల్ నగర హెూటల్ అండ్ బేకరీ వర్కర్స్ యూనియన్ మూడవ మహాసభలను జయప్రదం చేయండి.

కర్నూలు నంది పత్రిక....... కర్నూల్ నగరం హెూటల్ అండ్ బేకరీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం యూనియన్ అధ్యక్షులు డి. పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ము నెప్ప, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ నగర అధ్యక్షులు బి.వెంకటేష్ నగర కార్యనిర్వాహక అధ్యక్షులు ఆర్. కృష్ణారెడ్డి, హెూటల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి టి. రామాంజనేయులు ట్రెజరర్ రంగనాయకులు హాజరై ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. మునెప్ప మాట్లాడుతూ కర్నూల్ నగరంలో హెూటలలో బేకరీలో మాస్టర్లుగా క్లీనర్లుగా అసిస్టెంట్ మాస్టర్లుగా పనిచేస్తున్నటువంటి హెూటల్ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పని ప్రదేశాల్లో ప్రమాదాలకు గురవుతున్నారని, జ్వరం వచ్చిన జబ్బు వచ్చినా ఆ పూట పస్తులనే పద్ధతుల్లో కార్మికుల పరిస్థితులు ఉన్నాయని వారుఆవేదన వ్యక్తం చేశారు వీరికి ప్రభుత్వం నుండి చెత్త పరంగా పద్ధతి లేకపోవడం వలన హెూటల్ యజమానులు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడంలోనూ, 8 గంటల పని విధానం అమలు చేయడంలోనూ, కనీస వేతనాలు అమలు చేయడంలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అంతేకాకుండా ఒరిస్సా,బీహార్ లాంటి ఇతర రాష్ట్రాల నుండి వచ్చినటువంటి హెూటల్ కార్మికులకు యజమానుల నుండి అనేకమైనటువంటి సమస్యలు వస్తున్నప్పటికీ వలస కార్మికుల చట్టం ఉన్నప్పటికీ వారికి భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫ్లవం చెందుతున్నాయని వారు విమర్శించారు. అందుకే హెూటల్ అండ్ బేకరీ వర్కర్స్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు ఆర్ఎస్ సర్కిల్ నుండి అంబేద్కర్ భవనం వరకు ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ భవన్లో జరుగు ఓటల్ అండ్ బేకరీ వర్కర్స్ యూనియన్ మూడవ మహాసభలను జయప్రదం చేసేందుకు




కర్నూల్ నగరం హెూటల్ బేకరీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రంగనాయకులు, ఆనందు, నాగేంద్ర ,నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాఘవుడి సన్నిధిలో సినీ డైరెక్టర్ తేజ

మంత్రాలయం , న్యూస్ :- ప్రసిద్ధ పుణ్యక్షత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం తెలుగు సినీ డైరెక్టర్ తేజ ,కర్నూలు జిల్లా మాజీ టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి , సినీ ఆర్టిస్ట్ మధునందన్ లు ఆదివారం వచ్చారు. డైరెక్టర్ తేజ కు టీడీపీ మండలాధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామి అబౌడి వసతి గృహం దగ్గర శాలువా కప్పి ,పూలమాలలు వేసి స్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , పూజలు చేసి , మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని, రాఘవేంద్రస్వామి ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం అబౌడి వసతి గృహంలో టీడీపీ మండలాధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామి , టీడీపీ నాయకులు అమర్నధ్ రెడ్డి , చిన్నభీమ , వట్టెప్ప నరసింహ , విజయరామిరెడ్డి , సున్నం రామకృష్ణ లు సినీ డైరెక్టర్ తేజకు రాఘవేంద్రస్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం సిఐ రామాంజులుఅబశ్రీశ్రీ , ఎస్ఐ మల్లికార్జున , టీడీపీ నాయకులు వట్టెప్ప చిన్న సుంకప్ప , ఏబు , సూగురు ఈరన్న , చెట్నెహళ్ళి ఈరన్న , కానిస్టేబుల్ పాల్గొన్నారు.





# ఘనంగా ఎంపీ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు



కొత్తపల్లి –నంది పత్రిక : మండలంలోని శివపురం గ్రామ శివారులో వెలసిన కొలను భారతి క్షత్రంలో ఘనంగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు టిడిపి మండల నాయకులు కర్నాటి వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రాష్ట్రంలో ఏకైక సరస్వతి దేవాలయమైన కొలను భారతి క్షత్రంలో ఆలయ పురోహితులతో సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అనునిత్యం పేద ప్రజల సమస్యలపై పోరాడుతూ పాలన చేస్తున్నారు. పేద ప్రజల సమస్యలపై ఢిల్లీ గడ్డపై గళం విప్పుతున్న నాయకురాలు అన్నారు. రాయలసీమ ముద్దుబిడ్డ నందికొట్కూరు ను అభివృద్ధి పథంలో నడిపిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధికి ఏమాత్రం తాను తక్కువ కాదని నిరూపిస్తున్న నాయకురాలు అన్నారు. తండ్రికి తగ్గ తనయురాలు అభివృద్ధి చేస్తూ అభివృద్ధి అంటే బైరెడ్డి కుటుంబం అని పేరును నిలబెట్టడంలో ముందంజలో ఉన్నారన్నారు. అనంతరం నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేరు మీద పలు విశేష పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో కొలను భారతి చైర్మన్ వెంకట నాయుడు మాజీ సర్పంచ్ రామక్రిష్ణ టిడిపి యువ నాయకులు జగదీష్ నాయుడు పలువురు ఉన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



కర్నూలు నంది పత్రిక...... డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జీ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

## వికలాంగుల సేవా కార్యక్రమాలకు పబ్బతి వేణుగోపాల్ ఆర్థిక సహాయం- బాల సుబ్బయ్య



నంద్యాల సిటీ బ్యూరో జనవరి 4 ( నంది పత్రిక ) రాయలసీమ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో, పిఏవి గ్రూప్ చైర్మన్ ఆర్యవైశ్య నాయకులు పబ్బతి వేణుగోపాల్ ఆర్థిక సహాయంతో ఆదివారం స్థానిక పిఏవి కార్యాలయం వద్ద దివ్యాంగులకు ట్రై సైకిళ్ల ,దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పబ్బతి వేణుగోపాల్ మాట్లాడుతూ పి ఏవి గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు ట్రై సైకిల్లు దుస్తులు పంపిణీ చేశామన్నారు. రాయలసీమ వికలాంగుల సేవా సమితి అధ్యక్షులు న్యాయవాది బాలసుబ్బయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరంలుగా పిఏవి గ్రూపు చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ వికలాంగుల సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు



# నిర్మల తుంగభద్ర అభియాన్ పాదయాత్ర ప్రచార రథాన్ని ప్రారంభించిన.... జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న,

మంత్రాలయం , న్యూస్ :- మంత్రాలయం లోని హెచ్ ఆర్ బి కళ్యాణ్ మండపంలో నిర్మల్ తుంగభద్ర అభియాన్ పాదయాత్ర ను మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జ్,రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ అధ్యక్షులు బి. లక్ష్మన్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ తో కలిసి ఆదివారం జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ స్వాభిమాన ఆందోళన అధ్యక్షులు బసవరాజు పాటిల్ మీరాపూర్, మహిమ పాటిల్, లలిత రాణి, రంగదేవర రాయలు నేతృత్వంలో కర్ణాటక రాష్ట్రం శృంగేరి నుంచి జల జాగృతి – జన జాగృతి నిర్మల తుంగభద్ర అభియాన్ పాదయాత్ర మంత్రాలయం రావడం జరిగిందన్నారు. కలుషితమవుతున్న నీటిని పవిత్రతను రాబోయే తరాలకు అందించాలని ఉద్దేశంతో ఈ పాదయాత్ర పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందం మల్లిగా వాడ, పవన్ కుమార్, సంతోష్ కేలోజీ, పి ఆంజనేయులు, కుమారస్వామి, ఎమ్మిగనూరు బిజెపి కోఆర్డినేటర్ తొగట నరసింహులు, మరియు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలు.



**పాములపాడు జనవరి 4 ( నంది పత్రిక ):**-మండల కేంద్రమైన పాములపాడులో ప్రభుత్వ టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ ఉ నందికొట్కూరు నియోజవర్గ యువ నాయకుడు కురువ.రమేష్ ఆధ్వర్యంలో డైనమిక్ లీడర్ ఉ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలను నాయకులు, కార్యకర్తల మధ్యన ఘనంగా నిర్వహించడం జరిగింది. పాములపాడులో బైరెడ్డి అభిమానులు, కూటమి నాయకుల, కార్యకర్తల సమక్షంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు సందర్భంగా టిడిపి యువ నాయకుడు కురువ.రమేష్ ఆధ్వర్యంలో భారీ కేక్ ను కటింగ్ చేసి ఒకరికి, ఒకరు తినిపించుకొని సంతోషంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలలో చిన్నారులు కూడా పాల్గొని శుభాకాంక్షలుతెలియజేయడంవిశేషం. అనంతరం ప్రభుత్వ టెలికాం అడ్వైజరి కమిటీ మెంబర్ కురువ. రమేష్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి కరివేన ఎస్.ఆర్.బీ.సీ. కాలనీలోని, మానవతా నిలయం వృద్ధాశ్రమంలో వృద్ధులకు, అనాథలకు ఈ చలికాలంలో కప్పుకోవడానికి బెడ్ షీట్లు, మరియు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు కే.రమేష్ మాట్లాడుతూ మన రాయలసీమ పులి ఉ నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వారసురాలు, తండ్రిలోని మంచితనాన్ని పునికిపుచ్చుకొని కష్టాల్లో ఉన్న నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు నేనున్నానని భరోసా కల్పిస్తూ అన్ని రకాలుగా సహాయం అందిస్తున్న నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకోవాలని కోరుకుంటూ, గొప్ప గొప్ప పదవులు చేపట్టి, ప్రజలకు మంచి సేవ చేయాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గాండ్ల సురేష్, కురువ వెంకటేశ్వర్లు, సునీల్, ఈశ్వర్, రంజిత్, కురువ.నాగరాజు, చింటూ, శివ, టైలర్ వెంకటస్వామి, మధు, అలిభాష, లింగాల మల్లికార్జున, సుభాన్, శ్రీనివాసులు, చిన్న, భరత్, నాగరాజు, శాంతరాజు, మానవతా నిలయం వృద్ధాశ్రమం నిర్వాహకులు యుగంధర్, వృద్ధులు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## జనవరి 5వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

### అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**కర్నూలు , నంది పత్రిక.....** ఈ నెల జనవరి 5 వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చుఅర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల తగ్గింపు

### - విద్యుత్ భారాన్ని ప్రజలపై పడనివ్వం

### - మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతిచీఫ్ బ్యూరో,జనవరి 4నంది పత్రిక** విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుండి ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తు ప్రజల మన్ననలను పొందుతోంది. ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. గడిచిన ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళం ఎదుర్కొంది. విద్యుత్ అనేది ప్రభుత్వానికి రాజకీయ అస్త్రం కాదు, ప్రజల జీవితాలతో ముడిపడిన కీలక మౌలిక రంగం. అలాంటి రంగాన్ని మూర?పు నిర్ణయాలతో అప్పులపాలు చేశారు. 2019లో అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారు. కానీ జగన్ రెడ్డి విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తానని చెప్పి, తన ఐదేళ్ల పాలనలో 9 సార్లు ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు ప్రజలపై భారం



మోపాడు. విద్యుత్ కోతలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేశాడు. కమీషన్ల కోసం విద్యుత్ కొనుగోలు చేసి వారి జేబులు నింపుకున్నారు. ఈ తప్పుడు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారు.

**బాధ్యతాయుత పాలన, చారిత్రాత్మక నిర్ణయాలు**

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు సంస్కరణలు చేపడుతోంది. ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేదే లేదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం వేల కోట్లు విలువైన ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం భరించింది. 2019ఉ2024 కాలానికి సంబంధించి రూ.4,498 కోట్లు ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేయాలంటూ ఏపీఆర్సీ లేఖ రాసినా, ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడం చారిత్రాత్మక నిర్ణయం. 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారి ట్రూడౌన్ ఛార్జీలు నమోదు కావడం, ముఖ్యమంత్రి చేపడుతున్న విద్యుత్ సంస్కరణల ఫలితం. ట్రూడౌన్ అమలు ద్వారా యూనిట్‌కు 13 పైసలు తగ్గాయి.

**రైతులకు, వినియోగదారులకు నేరుగా లాభం** జగన్ రెడ్డి పాలనలో అక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూలు చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.1.50కు తగ్గించడం కీలక నిర్ణయం. గత ప్రభుత్వంలో రూ.5.19కు విద్యుత్ కొనుగోలు చేస్తే, ఇప్పుడు రూ.4.70కు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా తక్కువ ధరకే విద్యుత్ను కొనుగోలు చేస్తూ, రిన్యూవబుల్ ఎనర్జీకి ప్రాధాన్యతనిస్తోంది. సోలార్ పవర్ విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. సోలార్ పవర్ ప్రోత్సాహానికి ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు కేంద్రం ఇస్తున్న సబ్సిడీపై అదనంగా రూ.20 వేల అధిక సబ్సిడీని కూటమి ప్రభుత్వం అందిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేశారు.

# ఘనంగా పదవీ విరమణ సన్మాన మహోత్సవం



**మర్రిపాడు జనవరి 04నంది పత్రిక :** ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ గత నెల 31 వ తేదీన పదవీ విరమణ పొందిన పొంగూరు గ్రామానికి చెందిన హెచ్.మోహన్ ప్రసాద్ పదవీవిరమణ సన్మాన మహోత్సవం మర్రిపాడు మండల కేంద్రంలోని జీ.ఆర్.ఎన్ యూటీఎఫ్ భవన్ నందు యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆదర్శ ఉపాధ్యాయుడిగా,యూ.టీ.ఎఫ్ ప్రముఖ నాయకుడిగా,అక్షరాస్యత,జన విజ్ఞాన వేదిక తదితర సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేసిన వ్యక్తిగా విద్యాభివృద్ధికి,ఉపాధ్యాయుల సంక్షమానికి,సామాజిక అభివృద్ధికి వారు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారి-1 తిరుపతయ్య,అనంతసాగరం మండల విద్యాశాఖ అధికారి-2 ప్రభాకర్ రెడ్డి,ఆత్మకూరుకు చెందిన ప్రజా వైద్యులు సుధాకర్ రెడ్డి,లాయర్ శేషారెడ్డి,విశ్రాంత మండల విద్యాశాఖాధికారులు గోవిందయ్య, సత్యనారాయణ,విశ్రాంత ఉపాధ్యాయులు కలిశెట్టి.వెంకట రమణయ్య, మస్తానయ్య,జీ.సుబ్బరాయుడు,గంగాధర్,సత్యం,జిల్లా రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య,యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు బాబు రెడ్డి,జిల్లా నాయకులు అచ్చయ్య,శేషులు,చలపతి శర్మ,ఖాజావలి,మురళీధర్, నాయబ్,సాంబశివారెడ్డి,ఇస్మాయిల్, సుబ్బరాయుడు,తిరుపాలు, వెంగయ్య,యూటీఎఫ్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు విజయ భాస్కర్ రెడ్డి,కటారి సుధాకర్,ఉపాధ్యాయులు,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు సమస్యల పరిష్కార వేదిక

### సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో,జనవరి, 04(నంది పత్రిక):-** నేడు (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపేస్తే సీమ ఎడారి ప్రాంతం అవుతుంది..

### డాక్టర్ శీలం సురేంద్ర నాథ్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 4 నంది పత్రిక** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపేస్తే రాయలసీమ ప్రాంతం పూర్తిగా ఎడారిగా మారుతుందని వైసీపీ పార్టీ ఆళ్లగడ్డ ఇంటలెక్చువల్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శీలం సురేంద్ర నాథ్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి లతో కలిసి ఆయన మాట్లాడుతూ ఈనెల 3న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఒక ప్రకటన చేయడం జరిగిందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వెంటనే ఆపేయాలని తాను స్వయంగా ఏ.పీ సీఎం చంద్రబాబును కోరగా ఆయన తనకు స్పష్టంగా హామీని ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి తెలపడం జరిగిందన్నారు. ఇదే జరిగితే రాయలసీమతో పాటు నెల్లూరు జిల్లాలకు సాగునీరు తాగునీరు ఆగిపోతుందని ఆయన తెలిపారు.కూటమి ప్రభుత్వం చీకటి ఒప్పందాలకు ఇది ఒక పరాకాష్ట అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ వాసి అయినప్పటికీ రాయలసీమ సాగునీరు తాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని శీలం విమర్శించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు చింతకుంట శివనాగిరెడ్డి,రామ్మోహన్ రెడ్డి , శ్రీరామ్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి,

## మారిషస్ అధ్యక్షుడి పర్యటనకు పటిష్ట భద్రత..

### జిల్లా యంత్రాంగం ముందస్తు సమీక్ష

### ఈనెల 6, 7 తేదీలలో తిరుమల, శ్రీకాళహస్తిని దర్శించుకోనున్న ధరంబీర్ గోకుల్

### ప్రోటోకాల్ ఏర్పాట్లపై సమీక్షంచిన ఇంచార్జి జేసీ ఎన్.మౌర్య, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 4 నంది పత్రిక** తిరుపతి,మారిషస్ దేశాధ్యక్షులు ధరంబీర్ గోకుల్ జి.సి.ఎస్.కె ల ఈనెల 6, 7 తేదీలలో తిరుపతి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తిరుమల శ్రీవారిని శ్రీకాళహస్తిలోని శ్రీ కాళహస్తీశ్వర స్వామిని దర్శించుకోనున్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రముఖుడి పర్యటన కావడంతో ఆదివారం తిరుపతిలో జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఇతర ఉన్నతాధికారులతో కలిసి భద్రత ప్రోటోకాల్ ఏర్పాట్లపై ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించారు.



# ఎమ్మెల్యే పట్ల అలా జరగడం బాధాకరం

## టిడిపి క్లస్టర్ ఇంచార్జి కంచర్ల లింగారెడ్డి



**బండి ఆత్మకూరు నంది పత్రిక డిసెంబర్ 4:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో రెండు రోజుల క్రితం జరిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జరిగిన సంఘటన బాధాకరమని మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జి కంచర్ల లింగారెడ్డి ఆదివారం విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్న గౌరవం లేకుండా ఓ మహిళ అమర్యాదగా ప్రవర్తించడం దురదృష్టకరమన్నారు. సమావేశం లో మాట్లాడుతున్న బుడ్డా ప్రసంగానికి ఆదిలోనే ఆ మహిళ అడ్డు తగిలిందని ఈ విషయాన్ని తాను గుర్తించి ముఖ్యమంత్రి నిధి కింద ఒకసారి నిధులు మంజూరు అయిన తర్వాత మరల రావని తాను ఆ మహిళకు నచ్చచెప్పడం జరిగిందన్నారు. ఏదైనా సమస్య ఉంటే తాను వ్యక్తిగతంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోయి చర్యలు చేపడతానని ఆ మహిళకు నచ్చజెప్పడం జరిగిందని లింగారెడ్డి పేర్కొన్నారు. సభలో మరోసారి ఆ మహిళ ఎమ్మెల్యే ప్రసంగానికి అడ్డు తగిలిందని, సమావేశం అయిపోయిన తర్వాత నీ సమస్య వింటానని ఎమ్మెల్యే చెప్పడం జరిగిందన్నారు. సమావేశం అయిపోయిన తర్వాత ఎమ్మెల్యే ఆ మహిళను ఆప్యాయతగా పిలిచి సమస్యను చెప్పమని ఎమ్మెల్యే అడిగారని లింగారెడ్డి పేర్కొన్నారు. అయినప్పటికీ ఆ మహిళ వినకుండా ఎమ్మెల్యే ప్రతిష్టకు భంగం కలిగించేలా ప్రవర్తించిందని అన్నారు. తమ కుటుంబంలో ఇదివరకే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధి పొందిన మహిళ మరోసారి నిధులను రాబట్టుకునేందుకు ప్రయత్నించడం దారుణమని పేర్కొన్నారు. ఒకసారి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నిధులు మంజూరు అయిన తర్వాత మరో మూడు సంవత్సరాల వరకు నిధులు మంజూరు కావన్న విషయాన్ని ఎమ్మెల్యే వివరించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ వినకుండా ఆ మహిళ పరుషంగా మాట్లాడడాన్ని బట్టి గమనిస్తే, పదిమందిలో ఎమ్మెల్యేను అగౌరవపరచాలని ఉద్దేశంతో ఇతరుల ప్రోత్సాహంతో కుట్ర చేయాలని కంకణం కట్టుకున్నట్లుగా భావించాల్సి వస్తుందని అన్నారు. సమస్యలు వచ్చినప్పుడు, ప్రజా ప్రతినిధులు గ్రామాలకు వచ్చినప్పుడు, వారి సమస్యలను వివరించే ప్రయత్నం చేసుకోవాలి కానీ, శాసనసభ్యులు అన్న గౌరవం లేకుండా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం సబబుగా లేదని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందరికీ నిధులు మంజూరు చేస్తున్నారని లింగారెడ్డి గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఇంటికి ఎవరు వచ్చినా సమస్యలు ఓర్పుతో వింటారని, ఎవరిని నిందించరని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఇంటికి వచ్చిన వారందరినీ గౌరవంగా చూస్తారని, వచ్చిన వారిని ఇంటి మెట్లు యెక్కనీయకుండా బయటికి పంపిన దాఖలాలు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కుటుంబ రాజకీయ చరిత్రలో లేవని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో, అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో నిధులను మంజూరు చేస్తున్నారని లింగారెడ్డి పేర్కొన్నారు.

నంది పత్రిక
సోమవారం 05 - 01 -2026

# నంద్యాల లో దేవాలయాల అభివృద్ధికి కృషి కొనసాగిస్తాం: మంత్రి ఫరూక్





## ఘనంగా శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థాన కమిటీ ప్రమాణ స్వీకారం చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అనిల్ కుమార్.

నంద్యాల సిటీ బ్యూరో జనవరి 4 ( నంది పత్రిక ) నంద్యాల బస్టాండ్ సమీపంలో ఉన్న పురాతనమైన, ప్రముఖ గుడి శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థాన నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనారిటీ సంక్షమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, గౌరవ అతిధులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రీ సుంకుల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, జిల్లెల్ల శ్రీరాములు, రోటరీ జిల్లా మాజీ గవర్నర్ కందుకూరి శ్రీరామ మూర్తి పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి ఫరూక్ ను నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ గా ఎన్నుకోబడ్డ డాక్టర్ అనిల్ కుమార్ పురోహితుల వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో, మేళ తాళాలతో ఆలయంలోకి తీసుకువెళ్లారు. ముందుగా మంత్రి ఫరూక్, ధర్మకర్తల మండలి,అతిధులు ఆంజనేయస్వామికి, సీతారామ స్వామికి పూజలు నిర్వహించారు. తదుపరి ప్రమాణ స్వీకార కార్యక్రమం విక్టోరియా రీడింగ్ ప్రాంగణంలో నిర్వహించారు. దేవాదాయ శాఖ నంద్యాల ఇన్స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేణునాధ రెడ్డి నూతన ధర్మకర్తల మండలి సభ్యులతో పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ గా నంద్యాలకు చెందిన ప్రముఖ ఈఎన్టీ వైద్యులు డాక్టర్ వి. అనిల్ కుమార్ ప్రమాణం చేయగా, సభ్యులుగా పద్మావతి,బజరి, యం.నాగయ్య, ఎ.భారతి, ఎం.గురుబాబు,కె.వెంకటలక్ష్మ, ఎన్.జంబులయ్య,జి. వి. సుబ్బయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ నూతన చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం లోని పలు దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేశామని, ఇక ముందు కూడా ప్రధాన దేవాలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక వాతావరణం పెంచడానికి కృషి చేస్తామని అన్నారు. నంద్యాల జిల్లాలో ఉన్న శ్రీశైలం,మహానంది, యాగంటి, అహోబిలం వంటి ప్రముఖ ఆలయాలను, నవ నందులను కలుపుతూ టెంపుల్ టూరిజం సర్క్యూట్ రూపొందించి ప్రత్యేక ప్రణాళికతో నంద్యాల జిల్లాను ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో కళ్యాణమండపం నిర్మాణానికి సహకరిస్తామన్నారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ పదవికి తనను,సభ్యులను ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,మంత్రి ఫరూక్ కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ లకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ధర్మకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి అధికారులతో చర్చించి మంత్రి ఫరూక్ సహకారంతో ఆలయ అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తామని, దేవాలయంలో కళ్యాణమండపం నిర్మాణం చేపడతామన్నారు. వెదుర్ల రామచంద్రరావు, డాక్టర్ రవి కృష్ణ లు మాట్లాడుతూ నంద్యాలలో ఫరూక్ వివిధ శాఖల మంత్రిగా గత రెండున్నర దశాబ్దాల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తావించి వారి కృషిని కొనియాడారు. వివిధ ఆలయాలలో అభివృద్ధికి వారు చేసిన కృషిని ప్రస్తావించారు. వారి మార్గదర్శకంలో రానున్న కాలంలో నంద్యాల జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎవిఆర్ ప్రసాద్, కందుకూరి శ్రీరామ మూర్తి, జిల్లెల్ల శ్రీరాములు సమావేశంలో ప్రసంగించారు.

మంత్రి ఫరూక్ ను, అతిధులను అనిల్ కుమార్ ఘనంగా సత్కరించారు. చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ ను, సభ్యులను ఐఎంఏ నంద్యాల, మహిళా వైద్య విభాగం,రోటరీ క్లబ్,రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్, లయన్స్ క్లబ్, కళారాధన, దివ్యాంగుల జిల్లా సంక్షమ సంఘం ప్రతినిధులు శాలువా పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం కమిటీ సభ్యులు చిట్టిబోట్ల భరద్వాజ శర్మ, జిల్లెల్ల శ్రీదేవి, డాక్టర్ అనిల్ కుమార్ సతీమణి డాక్టర్ హరిత, రాజేష్ ( బుజ్జి), సూరన సారస్వత సంఘం అధ్యక్షలు డాక్టర్ సహదేవుడు,కళారాధన అధ్యక్షలు డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ నంద్యాల అధ్యక్షలు డాక్టర్ శ్రీనివాస్, ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, నంద్యాల మహిళా వైద్య విభాగం అధ్యక్షరాలు డాక్టర్ మాధవి, తెలుగుదేశం పార్టీ నాయకులు జాకీర్, తులసీశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వైద్యులు,రోటరీ క్లబ్ సభ్యులు , పట్టణ ప్రముఖులు, ఆంజనేయ స్వామి దేవాలయ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో వెండి చోరీ కేసులో ముగ్గురు అరెస్టు..

### రూ.15 లక్షల విలువైన వెండి వస్తువులు స్వాధీనం..

### జిల్లా ఎస్పీ సునీల్ శరన్



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి4 నంది పత్రిక ఆళ్లగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వెండి చోరీ కేసులో ముగ్గురు నిందితులను ఆదివారం అరెస్టు చేసి రూ. 14.76 లక్షల విలువైన వెండిని స్వాదీనం చేసుకున్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ తెలిపారు. నేడు నిందితులను మీడియా ముందు హాజరు పరిచారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆలయ అర్చకుడు కిషోర్ శర్మ, మాజీ ఈ.వో భాగవతం వెంకట నరసయ్య,దూదేకుల పెద్ద హుస్సేనయ్య అనే వ్యక్తుం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అర్చకుడు కిషోర్ శర్మ స్వామివారి నిజమైన ఆభరణాలను చోరీ చేసి విక్రయించి వాటి స్థానంలో గిల్టు నగలను ఉంచినట్లు వైకుంఠ ఏకాదశి రోజున బయటపడడంతో ప్రస్తుత ఈవో పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కేవలం వారం రోజుల లోపే కేసును చేదించి స్వామి వారి వెండిని రికవరీ చేసేందుకు కృషి చేసిన ఆళ్లగడ్డ డీస్పీ కె. ప్రమోద్ రూరల్ సీఐ బి.వి. రమణ. చాగలమర్రి ఎస్సై సురేష్ లను ఎస్పీ అభినందించారు. నిందితులను జ్యూడిషల్ రిమాండ్కు పంపుతున్నట్లు ఎస్పీ సునీల్ శరన్ తెలిపారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్) నిర్వహణ

### ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్

### ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437

### డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

వై ఎస్ ఆర్ కడపచీఫ్ బ్యూరో,జనవరి 04:నంది పత్రిక ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్) ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్)c అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారులి. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:** డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినేతలు



మహానంది జనవరి 04 (నంది పత్రిక):- తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినేతలు అనే సిద్ధాంతంతో ముందుకు కొనసాగుతుందని కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. మహానంది లోని ఎస్వీఆర్ కళ్యాణమండపంలో తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరియు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు చేసిన సేవలు ఎనలేనివవన్నారు. వారి సేవలను గుర్తించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,సీఎం చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ వారి సేవలను గుర్తించి సత్కరించాలని అనే ఉద్దేశంతో ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి, టిడిపి మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు, క్లస్టర్ ఇంచార్జ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, యూనిట్ ఇంచార్జ భాష్యం రాముడు గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు క్రాంతి కుమార్ యాదవ్, నాగభూపాల్ రెడ్డి, గంగిశెట్టి మల్లికార్జున ,శశికళ కొండారెడ్డి, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి సర్కిల్ స్థాయిలోనూ ఃడయల్ యువర్ ఎస్ఈ



తిరుపతి,చీఫ్ బ్యూరో జనవరి 4:నంది పత్రిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 5వ తేదీన ఉదయం 10:00 గం౹౹ల నుంచి మధ్యాహ్నం 12:30 గం౹౹ల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ ఁ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు.

**సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ** ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం 10:00 గం౹౹ల నుంచి 12:30 గం౹౹ల వరకు నిర్వహించే డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 గం౹౹ల వరకు ఃడయల్ యువర్ ఎస్ఈః కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చునని తెలియజేశారు.

తిరుపతి: 8712652679 చిత్తూరు: 7993147979 నెల్లూరు: 08612320427
అన్నమయ్య: 9440817449 కడప: 08562242457 కర్నూలు: 7382614308
నంద్యాల: 7382618976 అనంతపురం: 9154790350 శ్రీసత్యసాయి: 9963707847 ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సీనియర్ అడ్వకేట్ కె. ప్రభాకర్ రావును పరామర్శించిన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



పోరుమామిళ్ల, జనవరి 4 (నంది పత్రిక): ఇటీవల బెంగళూరులో మోకాలి శస్త్రచికిత్స చేయించుకున్న సీనియర్ అడ్వకేట్ కె. ప్రభాకర్ రావు, పోరుమామిళ్లలోని తన స్వగృహానికి తిరిగి వచ్చిన సందర్భంగా మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పరామర్శించారు. విషయం తెలుసుకున్న వెంటనే ప్రభాకర్ రావు నివాసానికి వెళ్లిన నాగార్జున రెడ్డి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షంచారు.

## వైసీపీ నాయకుడి మృతికి మాజీ ఎమ్మెల్యే నివాళి



అవుకు జనవరి 4నందిపత్రిక అవుకు మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఒంటెద్దు పుల్లారెడ్డి వయసు (78 సంవత్సరాలు) ఆదివారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి గ్రామానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమం లో ఆయన వెంట వైసీపీ మండల స్థాయి నాయకులు అవుకు మండల వైఎస్సార్సీపీ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు అల్లర్లు సృష్టిస్తే తాట తీస్తా

### ఎస్ ఐ నాగార్జున

ప్యాపిలి, జనవరి04(నంది పత్రిక):- అల్లర్లు సృష్టిస్తే తాట తీస్తానని రౌడీషీటర్లను ఎస్ఐ నాగార్జున హెచ్చరించారు. ఆదివారం రౌడీ షీటర్లను కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం రౌడీషీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ లో భాగంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# బనగానపల్లె లో సంక్రాంతి ముగ్గుల,మెహందీ పోటీలు





## పోటీలను ప్రారంభించి,విజేతలకు బహుమతులు అందచేసిన మంత్రి సతీమణి బీసీ ఇందిరమ్మ

**బనగానపల్లె, జనవరి 4 నందిపత్రిక** బనగానపల్లె పట్టణంలో సంక్రాంతి సంబరాలు పండుగకు వారం ముందుగానే పట్టణవాసులను అలరించాయి. సంక్రాంతి సంబరాలు ప్రధాన ఆకర్షణగా నిలిచే సంక్రాంతి ముగ్గుల పోటీలు రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి శ్రీమతి ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఏర్పాటు చేయడంతో పెద్ద సంఖ్యలో మహిళలు బాలికలు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ఆదివారం నిర్వహించిన ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలు , మెహందీ పోటీలు పట్టణ ప్రజలను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా మంత్రి సతీమణి బీసి ఇందిరమ్మ కోలాటాలు, హరిదాసుల,సంక్రాంతి లక్ష్మల వేషాల్లో పిల్లల నృత్యాల మధ్య వేదిక వద్దనుంచి ఊరేగింపుగా బయలుదేరి మైదానంలో ఏర్పాటు చేసిన భోగి మంటలను వెలిగించి పొంగల్ వేడుకలు జరిపారు. ముగ్గుల,మొహందీ పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు వారి వెంట వచ్చిన సహాయకులు, పోటీలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలతో కాలేజి మైదానం సంక్రాంతి సంబరాలు ఆకాశాన్నంటాయి. ఒకవైపు ముగ్గులు పోటీలు మరోవైపు మెహేంది పోటీలు నిర్వహిస్తూనే ఈ పోటీలను చూడడానికి వచ్చిన వారికోసం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీల్లో మెహేంది పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను మంత్రి సతీమణి బీసీ ఇందిరమ్మ అందజేశారు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ అందజేశారు.





# పేదలకు అండగా ఎర్రజెండా - సిపిఐ



**పాములపాడు జనవరి 4 ( నంది పత్రిక ):-** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం నగరంలో జనవరి 18న జరిగే లక్షలాదిమంది బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు, తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్ లు పిలుపునిచ్చారు. ఆదివారం పాములపాడు మండలంలోని, బానకచర్ల గ్రామంలో శాఖ సమావేశం నాగేంద్ర అధ్యక్షతన శాఖ కార్యదర్శి ఏసేపు జండావిష్కరణ చేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న రమేష్ బాబు,టి.ప్రతాప్ లు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అనేకమంది అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఏర్పడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అనేక పోరాటాలు త్యాగాలు నిర్బంధాలు ఎదుర్కొని బ్రిటిష్ వారిని ఈ దేశం నుంచి తరిమికొట్టిన చరిత్ర ఒక సీపీఐకే ఉందన్నారు. నుండి నేటి వరకు పేద ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా తెలంగాణ సాయుధ పోరాటంలో లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీదే అని అన్నారు. వంద సంవత్సరాలుగా రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం, పేదలకు కూడుగూడు, విద్య, వైద్యం అందాలని అనేక పోరాటాలు నిర్వహిస్తూ నేడు అశేష ప్రజానీకంతో ఖమ్మంలో లక్షలాదిమంది పాల్గొనే బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. అందులో ప్రపంచ దేశాల నుండి ప్రతినిధులు పాల్గొంటున్నారని, ఈ బహిరంగ సభ విజయవంతం కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శాఖ సమితి సభ్యులు, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కురు క్షత్ర యుద్ధం విశిష్టత

**మంత్రాలయం జనవరి04 (నంది దిన పత్రిక ప్రతినిధి)** కురుక్షత్ర యూద్ధం గురించి మాట్లాడుకుంటున్నప్పుడు కౌరవ, పాండవుల, పటిమ,గెలుపోటములు,మరణాలు ఇవే చెప్పు కుంటాం. అసలు అంతటి యుద్ధానికి కావాల్సిన ఆయుధాలు, రథాలు, వాటి తయారి పరిశ్రమ, వ్యాపారం. గుర్రాలు, ఏనుగులు శిక్షణ వీటి ప్రస్తావన ఉందా మూలభారతంలో ఎక్కడైనా? చక్కటి ప్రశ్న ఇది. కౌరవులు పాండవులు ఇద్దరి వైపు వారివారి యుద్ధ ఏర్పాట్ల గురించి పరిశీలిద్దాం: పాండవులు అరణ్య వాసానికి వెళ్ళాక దుర్యోధనుడు అనుకుంటాడు అరణ్యవాసం 12 ఏళ్ళు, అజ్ఞాతవాసం ఏడాది ఎంతసేపు, ఇట్టే గడిచిపోతాయి. అయ్యాక పాండవులు ఎలాగూ వస్తారు, తమరాజ్యం ఇవ్వమని అడుగుతారు. నేను ఎలాగూ ఇవ్వను. యుద్ధం తప్పదు. భీముడిని సంహరిస్తే పాండవులు నీరసపడి పోతారు. ప్రతిజ్ఞలు చేసిన భీముడిని నేను సంహరించాలి. అది అంత సులభం కాదు. దానికి తగిన సాధన చేయాలి, అనుకుని భీముడి లాగే ఎత్తు , బరువు, లావుఉండేలా లోహ విగ్రహాన్ని చేయించి తన గదిలో పెట్టుకుని రోజూ దానిని తన చేతులు కాళ్ళు రక్తాలుకారుతూన్నా లెక్కచేయకుండా కొడుతూతన్నుతూ ఉండేవాడు.ఏనాడూ ఆనందించడం, సుఖపడడం జరగలేదు. చివరకు అనుకున్నట్లుగానే యుద్ధం జరగడం, భీముడి చేతిలో చావడం జరిగింది. ఇక్కడ గ్రహించవలసినది దుర్యోధనుడు సుమారు 13 సంవత్సరముల ముందరే యుద్ధం ఎలాగూ తప్పదని భావించడం తయారుగా ఉండటం తెలుస్తూంది. ఆయుధాల తయారీ, సిద్ధం గురించి ఆలోచించడానికి ఏముంది. **ఇక పాండవుల సంగతి చూద్దాం.** మహాభారతంలోని 5వపర్వం పేరు ꞉꞉ఉద్యోగపర్వంc. అంటే ప్రయత్నాలు ఎక్కువగా జరిగాయి ఆపర్వంలో కృష్ణుడు యుద్ధం ఆపే ప్రయత్నంగా రాయబారానికి వెళ్ళడం, సంజయ రాయబారం, ఇతర రాజులని యుద్ధంలో తమప్రక్కన ఉండేలా ప్రయత్నాలు చెయ్యడం, కృష్ణుడిని కూడా తమప్రక్కన నిలబడమని అడిగే ప్రయత్నాన్ని అర్జునుడు సుయోధనుడు చెయ్యడంలాంటివి అన్నీ ఈపర్వంలో జరిగాయి. శ్రీకృష్ణుడు రాయబారానికి వెళ్ళే ముందే.

# జనాలకోసం పుట్టిన పార్టీ జన సేన పార్టీ.





## సంక్షమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలి.
## జనసైనికులు అంటే పవన్ కళ్యాణ్ కు అమితమైన అభిమానం.
## కార్యకర్తల సంక్షమం కోసం అధినేత నిరంతరం శ్రమిస్తారు.
## జనసేన కార్యకర్తలకు ఓర్పు,సహనం అవసరం.

**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 4 ( నంది పత్రిక )** జనాలకోసం పుట్టిన పార్టీ జనసేన,సంక్షమ కార్యక్రమాలు ప్రజల్లో కి తీసుకొని పోవాల్సిన బాధ్యత జనసైనికులకు ఉందని జన సేన పార్టీ సమన్వయ కర్త కొణిదల సునీల్ పేర్కొన్నార్ను. నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లో బి9 గ్రాండ్ హోటల్ లో జనసేన నాయకులు మారాసు గురుబాబు, దండు మురళీకృష్ణ అధ్వర్యలో నిర్వహించిన కాఫీ విత్ కార్య కర్త అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతా సురేష్ బాబు, ఇరిగేల సూర్యనారాయణ రెడ్డి,భవనాసి వాసు,కొణిదల సునీల్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన సేన అధినేత పవన్ కళ్యాణ్ పట్టుదలను చూసి ప్రజలు పార్టీలో చేరుతున్నారు. జనాలకు సేవ చేయాలనే పార్టీ జన సేన పార్టీ అన్నారు నిరంతరం ఆయన ఆలోచనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు.

ఎన్నికల్లో పార్టీలో ఎంతమందికి సీట్లు ఇచ్చారో వారందరూ గెలిచి చరిత్ర సృష్టించారు అని పేర్కొన్నారు. .జన సేన కార్య కర్తలకు ఓర్పు,సహనం అవసరం అన్నారు. .మన ప్రాంతాల్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి,కొద్ది రోజులు ఓర్పుతో పార్టీని అభివృద్ధి తీసుకొని పోవాలి.,రాబోయే కాలంలో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయి అన్నారు. .సేవ రాజకీయాలు చేసే నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు.కౌలు రైతులను ఆదుకున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. నందికొట్కూరు నియోజక వర్గంలో పిట్టల దొర మా నాయకుడిని విమర్శిస్తున్నారు,ఇంటిపేరు కొణిదెల కావడంతో మా నియోజకవర్గంలోని కొణిదెల గ్రామంలో ప్రజలను,రైతులను ఆదుకున్నారన్నారు. నందికొట్కూరు లో వైసిపి నాయకులు పైసా ఖర్చు పెట్టకుండా ఉండే నాయకులు సైతం విమర్శలు చేయడం తగదన్నారు.జనసేన పార్టీలో ఎందుకు చేరారు అని కొందరిని అడిగారు. ప్రస్తుత రాజకీయాల్లో కంటే విభిన్న మార్గాలు కనిపించడంతో పార్టీలో చేరుతున్నారన్నారు. జనసైనికులు పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూపించే బాధ్యత మన పై ఉందన్నారు. 2014 నుంచి పార్టీ పెట్టి ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. చంద్ర బాబును అరెస్ట్ చేసినప్పుడు పవన్ కళ్యాణ్ పవర్ చూపించారన్నారు.వైసిపి నీ ఎన్నికల్లో అదక్ పాతాళానికి తొక్కరన్నారూ. నంద్యాలలో పార్టీ బలోపేతం కావడం ముఖ్య ఉద్దేశం.ప్రతి కార్య కర్త ఊహించని రీతిలో అడుగులు వేయాలన్నారు. ఏడాదిలో ఎన్నో పరిణామాలు చోటుచేసుకుంతయన్నారు.సంస్థాగత ఎన్నికలు విజయమే ధ్యేయంగా గడప గడప కు కార్యకర్తలు ముందుకు పోవాలన్నారు. ప్రపంచం లో అందరూ జన సేన పార్టీ వైపు చూస్తున్నారన్నారు. గ్రూపు ఇజం చేసుకోవద్దు అందరూ కలసికట్టుగా పార్టీని బలోపేతం వైపు దృష్టి పెట్టాలన్నారు.

సమస్యలను కలిసికట్టుగా సాధించేందుకు మంత్రి, ఎమ్మెల్యే ,ఎంపీ లతో కలవాలన్నారు. జన సేన పార్టీలో అందరూ కలిసి కట్టుగా ఉంటే నేతలు మనము చెప్పే పనులు చేస్తారన్నారు. ...కులమతాలకు అతీతంగా కలిసి పార్టీని ముందుకుతేసుకొని పోవాలన్నారురాజకీయాల్లోకి వచ్చి పవన్ కళ్యాణ్ ప్రజల కోసం రియల్ లైఫ్ వదులుకున్నారన్నారు. .నిజాయితీగా పని చేస్తే పదవులు వెతుక్కుంటూ వస్తాయి అన్నారు.

ఐక్యమత్యం గా పని చేస్తే పదవులు వస్తాయన్నారు.

చులకనగా మాట్లాడేవారు,మనల్ని గౌరవించే విధంగా చేసుకునే పరిస్థితి కల్పించుకోవాలన్నారు.జనసైనికులు,వీర మహిళలు అంటే పవన్ కళ్యాణ్ కు అమితమైన అభిమానం అన్నారు.కార్యకర్తల సంక్షమం కోసం నిరంతరం పనిచేసే నాయకుడన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో జన సేన కార్యకర్తలు బలంగా ఉన్నా అధిష్టానం దృష్టికి వెళ్లకపోవడంతో కొద్దిగా కష్టాలు ఉన్నాయని కొందరు కార్యకర్తలు చెప్పుకొచ్చారు.ఏడాదిలో మార్పులు జరుగుతాయని త్వరలో నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయడానికి కమిటీలు వేస్తామని అన్నారూ.ఈ కార్యక్రమంలో జనసైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు.



## మీరు చిత్రంలో చూస్తున్నది బహుశా భూమిపై అతిపెద్ద కృత్రిమ ఏకశిలా కావచ్చు.

**మంత్రాలయం జనవరి04 (నందిదినపత్రిక ప్రతినిధి)** పొడవు 19.60 మీటర్లు, బరువు 1,650 టన్నులు. ఇది లెబనాన్‌లోని బాల్‌బెక్‌లో ఉంది మరియు అంతకు ముందు కాకపోయినా కనీసం రోమన్ కాలం నుండి కూడా ఉంది (5,000 సంవత్సరాల క్రితం గురించి కూడా చర్చ ఉంది, కానీ ఖచ్చితమైన తేదీలు లేవు. ఈ రాక్షసుడు పరిమాణం మరియు బరువు మన కాలపు ఇంజనీర్లను నోరు మెదపకుండా చేస్తాయి. మరియు వేల సంవత్సరాల క్రితం వారి సహోద్యోగులు ఇలాంటి వాటిని ఎలా నిర్మించి రవాణా చేయగలిగారు అని వారు ఆశ్చర్యపోతున్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈఏక శిలా ఆప్రాంతానికి మాత్రమే కాదు. సమీపంలోనే బృహస్పతిఆలయం అని పిలవబడేది. దేవాలయం పైభాగం ఖచ్చితంగా రోమన్‌దే, అందులో ఎటువంటిసందేహం లేదు. కానీ రోమన్ దేవాలయం భారీ రాళ్లతో నిర్మించిన బేస్ మీద ఉంది. బేస్ వద్ద 27 భారీ సున్నపురాయి బ్లాక్‌లు ఉన్నాయి. వాటిలో మూడు, ఒక్కొక్కటి 1,000 టన్నుల బరువు కలిగి ఉంటాయి, వీటిని ట్రిలిటన్ అని పిలుస్తారు మరియు అన్ని బ్లాక్‌లను చుట్టుముట్టే ఒక రకమైన బెల్ట్ ఈనిర్మాణం బిల్డర్లకు,1000 టన్నుల కంటే ఎక్కువ బరువు ఉన్న బ్లాక్‌లను చెక్కడం మరియు కదిలించడం అస్సలు నిషేధించబడదని మాకు చెబుతుంది. పెద్ద సమస్యలను సృష్టించకుండా, దీన్ని ఎలా చేయాలో వారికి స్పష్టంగా తెలుసు. బాల్బెక్ యొక్క ఇతిహాసాలు, ఉపమానంగా

# ఆమె దేశద్రోహి కాదు. గూఢచారి కూడా కాదు.

**మంత్రాలయం జనవరి04 (నందిదినపత్రిక ప్రతినిధి)** ఆగష్టు 18, 1944 న, ఆమె వీధుల్లోకి లాగబడింది, ఆమె తలకు గుండు చేసి, తన బిడ్డను పట్టుకుంది ప్రేమ కారణంగా శిక్షంచబడింది.

ఈశక్తివంతమైన ఫోటో ఫ్రాన్స్‌లోని చార్ట్రెస్‌లో నాజీ నియంత్రణ నుండి దేశాన్ని విడిపించే సమయంలో ప్రసిద్ధ యుద్ధ ఫోటోగ్రాఫర్ రాబర్ట్ కాపా తీయబడింది. ఆమహిళ సిమోన్ టౌసెయు, కేవలం 23 సంవత్సరాలు, బహిరంగంగా అవమానించబడింది, జర్మన్ సైనికుడితో సంబంధం ఉందని ఆరోపించారు. ఆసైనికుడి ద్వారా తండ్రిని పొందిన తన బిడ్డ కుమార్తెను ఆమెపట్టు కుంది నిశ్శబ్దంగా తన తల్లి అవమానాన్ని చూపిస్తుంది. సిమోన్‌కు జరిగినది అసాధారణమైనది కాదు. యుద్ధం తరువాత,దాదాపు 20,000 మంది ఫ్రెంచ్ మహిళలు శిక్షంచబడ్డారు. చాలామంది ఎటువంటి విచారణ లేకుండా, చాలామంది బహిరంగంగా సిగ్గుపడ్డారు, కొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఇది న్యాయంలాగా కనిపించడం కోసం ప్రతీకారం తీర్చుకుంది. ఒకదేశం తనస్వంత ప్రజలను నిందిస్తూ నయం చేయడానికి ప్రయత్నిస్తోంది. సిమోన్ శత్రువుకు సహాయం చేసినట్లు ఎప్పుడూనిరూపించబడలేదు. కానీ ఆమెసంబంధం మరియు ఆమె బిడ్డ ఆమెవిధిని నిర్ణయించ డానికి సరి పోతుంది. ఆరోజు తర్వాత ఆమె ఒంటరిగా జీవించి, నిశ్శబ్దంగా బాధపడుతూ, 1966లో 44 ఏళ్ల వయసులో మరణించింది. చరిత్ర యుద్ధాలను గుర్తుచేస్తుంది. కానీ విజయం వెనుక దాగి ఉన్న బాధను అది తరచుగా మరచిపోతుంది.

# ఘనంగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు



**జూపాడుబంగ్లా: జనవరి 4: (నంది పత్రిక )** మండల కేంద్రంలోని సొంత మార్కెట్ దగ్గర నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా జెడ్ ఆర్ ఇ సి సి నాగేశ్వరరావు, కరుణాకర్ రెడ్డి, తర్తూర్ గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, భాస్కరాపురం సర్పంచ్ గోవిందు, ఆర్. బాలనారాయణ గౌడ్, సైఫుద్దీన్, మాట్లాడుతూ నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అనునిత్యం పేద ప్రజల సమస్యలపై పోరాడుతూ పాలన చేస్తున్నారు. పేద ప్రజల సమస్యలపై ఢిల్లీ గడ్డపై గళం విప్పుతున్న నాయకురాలు అన్నారు. రాయలసీమ ముద్దుబిడ్డ నందికొట్కూరు ను అభివృద్ధి పథంలో నడిపిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధికి ఏమాత్రం తాను తక్కువ కాదని నిరూపిస్తున్న నాయకురాలు అన్నారు. తండ్రికి తగ్గ తనయురాలు అభివృద్ధి చేస్తూ అభివృద్ధి అంటే బైరెడ్డి కుటుంబం అని పేరును నిలబెట్టడంలో ముందంజలో ఉన్నారన్నారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకోవాలని కోరుకుంటూ గొప్ప గొప్ప పదవులు చేపట్టి ప్రజలకు మంచి సేవ చేయాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షంచారు. ఎంపీ బైరెడ్డి శబరి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండ్లేము చంద్రుడు, తరిగోపుల రమణ, అబ్దుల్ రహిమాన్, పి. వెంకటస్వామి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెనెజువెలాపై అమెరికా సైనిక చర్య... ఢిల్లీలో వామపక్షాల నిరసనలు

వెనెజువెలాపై అమెరికా సైనిక చర్యకు దిగడం, ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యను బంధించడాన్ని నిరసిస్తూ పలు వామపక్ష పార్టీలు ఆదివారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టాయి. వెనెజువెలాపై అమెరికా చర్యను 'సామ్రాజ్యవాద సైనిక దురాక్రమణ'గా అభివర్ణించిన సీపీఎం, దీన్ని ప్రపంచ దేశాలు ఖండించాలని పిలుపునిచ్చింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన, దృఢమైన వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ దాడిని సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్), ఆర్ఎస్పీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు తీవ్రంగా ఖండించాయి. అమెరికా చర్య ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించడమేనని ఆ పార్టీల ప్రధాన కార్యదర్శులు ఎం.ఏ. బేబీ, డి. రాజా, దీపాంకర్ భట్టాచార్య, జి. దేవరాజన్, మనోజ్ భట్టాచార్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. "వెనెజువెలా చమురు నిల్వలను స్వాధీనం చేసుకుంటామని ట్రంప్ చెప్పడంతోనే వారి అసలు ఉద్దేశం బయటపడింది. క్యూబా, మెక్సికో తమ తదుపరి లక్ష్యాలని అమెరికా విదేశాంగ మంత్రి హెచ్చరించారు" అని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని, అమెరికా చర్యను ఖండించాలని, వెనెజువెలాకు సంఘీభావం ప్రకటించాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి.

# ప్రపంచంలోనే అతిపెద్ద ఏకశిలా గ్రానైట్ శివలింగం

**మంత్రాలయంజనవరి05 (నందిదినపత్రిక ప్రతినిధి)** తమిళనాడులోని మహాబలి పురం నుంచి బిహార్ తూర్పు చంపారన్ జిల్లాలో నిర్మిస్తున్న విరాట్ రామాయణ ఆలయానికి తీసుకెళ్తున్నారు. నవంబర్ 21వ తేదీ శుక్రవారం సంప్రదాయపూజల తర్వాత ఆవిగ్రహాన్ని తరలించడం ప్రారంభించారు. ఈశివలింగం 33 అడుగుల పొడవు, 210 మెట్రిక్ టన్నుల బరువు ఉంటుంది.ప్రపంచంలోనే అతి పెద్ద ఆలయం: చాకియా కేసరియా రహదారిపై మహవీర్ మందిర్? సమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న విరాట్? రామాయణ మందిరం, 1,080 అడుగుల పొడవు, 540 అడుగుల వెడల్పుతో రూపుదిద్దుకుంటోంది. దీనికి 22 మందిరాలు, 18 గోపురాలు, 270 అడుగుల ఎత్తైన ప్రధాన గోపురం ఉంటాయి. రామాయణంలో ఉండే కొన్ని సన్నివేశాలను ఆలయ గోడల మీద చూడవచ్చు. మందిరం ముఖద్వారం దగ్గర ఇప్పటికే, వినాయకుడి ఆలయం, ప్రధాన ద్వారం, నందివిగ్రహం వంటి కట్టడాలు పూర్తయిపోయాయి. ప్రస్తుతం అతిపెద్ద శివలింగాన్ని ప్రతిష్టిస్తే తరువాత మిగిలిన ఆలయ పనులు పూర్తి అవుతాయని ఆలయ ట్రస్ట్ పేర్కొంది.శివలింగ ప్రతిష్టాపన భవిష్యత్తు ప్రణాళికలపై పనులు జరుగుతున్నాయి. ఆలయ సముదాయంలో ప్రవేశ ద్వారం, గణేష్ స్థల్, సింగ్ ద్వార్, నంది గర్భగుడి స్తంభం వంటివి ఇప్పటికే పూర్తయ్యాయి. త్వరలోనే భారీ శివలింగాన్ని ప్రతిష్ఠించ నున్నారు. నందన్? కుమార్? సింగ్?, ఇంజినీర్? ఏకశిల గ్రానైట్?తో శివలింగంఅతిపెద్ద గ్రానైట్ శిలతో మహాబలిపురంలో ఈలింగం రూపుదిద్దుకుంది. ఇది దాదాపు 10 సంవత్సరాల కృషి. అత్యంత శ్రద్ధతో అందం ఉట్టిపడేలా దీనిని తయారు చేస్తున్నారు. దీని విలువ దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని అంచనా. ఈశివలింగం బరువు అధికంగా ఉండడంతో దీనిని 96 చక్రాల హైడ్రాలిక్? వాహనంపై ఎక్కించి తరలిస్తున్నారు. ఇంజినీర్ల పర్యవేక్షణలో దీని ప్రయాణం సాగుతోంది. దాదాపు 20 నుంచి 25 రోజులుపాటు దీని ప్రయాణం సాగనుందని ఆలయ ట్రస్ట్ తెలిపింది. అత్యంత భక్తిశ్రద్ధలతో మహాబలిపురం నుంచి చాకియా వరకు ఉన్న మార్గంలో భక్తులతో ఘనంగా స్వాగతం పలికేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఊరేగింపు, పూజలు, దర్శనం కోసం అనేక నగరాల్లో ప్రత్యేక వేదికలు నిర్మిస్తున్నారు. ట్రక్ వివిధ ప్రదేశాలలో ఆగుతుంది. అక్కడ పూజారుల బృందం ఘనంగాపూజలునిర్వహిస్తారు అని ఆలయ ట్రస్ట్ స్పష్టం చేసింది. కఠినమైన భద్రతా ఏర్పాట్లు: స్థానిక పరిపాలన, పోలీసులు, మహావీర్ ఆలయ ట్రస్ట్ కమిటీ ట్రాఫిక్‌ను మళ్లించ డానికి కలిసి పనిచేస్తున్నాయి. భక్తులకు సురక్షితమైన దర్శనం ఉండేలా ప్రతి స్టాప్‌లో బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి కిలోమీటరుకు ఇంజనీర్ల బృందం సాంకేతిక తనిఖీలు నిర్వహిస్తోందని ఆలయ ట్రస్ట్ చెప్పింది. దేశంలోనే అతిపెద్ద గ్రానైట్ శివలింగం:210 మెట్రిక్ టన్నుల బరువున్న ఈశివ లింగం దేశంలోని అతిపెద్ద ఏకశిలా గ్రానైట్ శివలింగం అవుతుందని ఆలయాన్ని నిర్మిస్తున్న ఇంజనీర్ నందన్ కుమార్ సింగ్ పేర్కొన్నారు.

ఇది విరాట్ రామాయణ మందిరానికి ప్రధాన ఆకర్షణగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రాణప్రతిష్ఠ వేడుక చకియా చేరుకున్న తర్వాత, ప్రాణప్రతిష్ఠ ప్రత్యేక శుభ సమయంలో జరుగు తుంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సాధువులు, పండితులు, వేలాది మంది భక్తులు పాల్గొంటారని ఆలయ ట్రస్ట్ పేర్కొంది.



# విద్యతో ఏదైనా సాధ్యం

**-ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరం కావాలి**

**-రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య**

**-నంద్యాలలో కుమ్మరి శాలివాహన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ**




**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 4 ( నంది పత్రిక )** ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించాలని, విద్యతో ఏదైనా సాధ్యం అవుతుందని రవీంధ్ర విద్యాసంస్థల అధినేత పులయ్య అన్నారు. ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరం కావాలని పిలుపునిచ్చారు. సంఘం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు ఐకమత్యంగా ఉండాలన్నారు. నంద్యాల పట్టణంలోని సిపిఎం కార్యాలయ సమావేశ భవనంలో ఆదివారం కుమ్మరి శాలివాహన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సమావేశానికి హాజరైన ప్రముఖులతో కలిసి ఆయన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు మద్దయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాలివాహన విద్యార్థులను మంచి విద్యావంతులుగా తయారు చేయడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సిఎంసి విద్యాసంస్థల అధినేత మునిశేఖర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకోవడానికి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. మద్దయ్య మాట్లాడుతూ కుమ్మరి శాలివాహనులు రాజకీయంగా ఎదగాలని కోరారు. రాజకీయంగా ఎదిగినప్పుడే మన లక్ష్యాలను సాధించవచ్చు అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ బలరాముడు మాట్లాడుతూ మన సంఘం పిల్లలకు ఎపిఆర్ జెసి మరియు పాలిటెక్నికల్ ఎంట్రన్స్ కోచింగ్ ఉచితంగా ఇప్పించడం జరుగుతుందన్నారు. సంఘం విద్యార్థులు ఐఎఎస్, ఐపిఎస్ లుగా తయారు చేయడానికి త్వరలో ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పట్నం రాముడు, జిల్లా కోశాధికారి దస్తగిరి, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుధాకర్, బేతంచెర్ల పారిశ్రామికవేత్త అనంతరాము, బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్, కర్నూలు జిల్లా అధ్యక్షులు నాగన్న, నంద్యాల తాలుకా అధ్యక్షులు గురునాథ్, నాగభూషణం, తదితర సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు మరింత తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

**రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**



**నూజివీడు/ ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 4 :నంది పత్రిక** రాష్ట్రంలో రానున్న రోజులలో విద్యుత్ చార్జీలు మరింత తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడు లోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం పత్రికా విలేఖరుల సమావేశంలో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారులకు వస్తే చార్జీలు పెంచబోమని మాటకు తాము కట్టుబడి ఉన్నామని, అంతేకాక ప్రస్తుతం ఉన్నా విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు సి ఎం చర్యలు తీకుంటున్నారన్నారు. ప్రజలకు మంచి చేసే తమ ప్రభుత్వం ట్రూ డౌన్ తో 4789 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా తగ్గించిందన్నారు. 2019 ముందు తమ ప్రభుత్వ సమయంలో వేలాది కోట్ల రూపాయలతో సోలార్, విండ్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి రూ. 2. 49 లకే విద్యుత్ అందిస్తామని కంపెనీలు ముందుకు వచ్చినా, కక్షపూరిత ధోరణితో గత ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. సోలార్, విండ్ విద్యుత్ సంస్థలు 2 రూపాయల 49 పైసలకే విద్యుత్ సరఫరాల చేస్తామన్నా గత ప్రభుత్వం వాటిని వ్యతిరేకించి , రూ. 5. 19, రూ.5. 50 రూపాయల అధిక రేట్లకు ఓపెన్ మార్కెట్ లో విద్యుత్ కొనుగోలుకు అగ్రిమెంట్ కుదుర్చుకుని, విద్యుత్ భారాన్ని ప్రజల నెత్తిన వేశారన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా ట్రూ అప్ పేరుతో 4789 కోట్ల రూపాయలు ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడిందన్నారు. ఆ భారం ప్రజలపై వేయకుండా తమ ప్రభుత్వమే భరిస్తుందని , తమ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సుపరిపాలనకు ఇది నిదర్శనమన్నారు. ఒక విజనరీ కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వం లో ప్రజలకు సుపరిపాలన ఫలాలు అందుతున్నాయన్నారు. ప్రజలకు తమకు ఇచ్చిన అధికారాన్ని ఒక బాధ్యతగా భావించి రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కస్టోడియన్ గా ఉన్నారన్నారు. గత నవంబర్ నుండి తమ ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నదని, యూనిట్ కి 13 చొప్పున తగ్గించామన్నారు. 2019 నాటికి తమ ప్రభుత్వం హయాంలో విద్యుత్ రంగంలో మిగులు విద్యుత్ తో ఉంటే దానిని గత ప్రభుత్వం లక్షన్నర కోట్ల రూపాయల అప్పుతో విద్యుత్ రంగాన్ని అదోగతి పాలు చేసిందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికంగా, పర్యాటకంగా, సాఫ్ట్ వేర్ రంగాలను అభివృద్ధి చేసి రాష్ట్రాభివృద్ధి ని గాడిలో పెట్టామన్నారు. సోలార్, విండో, బయో విద్యుత్ రంగాలలో 80 గిగావాట్ల విద్యుత్ ను తక్కువ ధరకు తీసుకునే విధంగా అగ్రిమెంట్ తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి బాటలో నిలిపేందుకు విదేశాల నుండి లక్షల కోట్ల రూపాయలతో పెట్టుబడి పెట్టేలా పారిశ్రామికవేత్తలను ఒప్పించి పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని, వీటి ద్వారా రాష్ట్రంలోని లక్షలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. సూర్య ఘర్ యోజన పథకం కింద పేదలకు సోలార్ విద్యుత్ యూనిట్లు అందిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ లకి నూరు శాతం సబ్సిడీ, బీసీ లకు అదనంగా 50 వేలు అదనంగా సబ్సిడీ అందిస్తున్నామన్నారు. రైతులు పొలాల్లో సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటుచేసుకుంటే ప్రోత్సాహం అందిస్తామన్నారు. మన రాష్ట్రం లో అభివృద్ధిని చూసి ఇతర రాష్ట్రాలు అసూయ ఫీల్ అవుతున్నాయాన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, గంజాయి నిర్మూలన కు చర్యలు తీసుకుంటున్నామని, గంజాయి ని సరఫరా చేసేవారిపై కేసులు నమోదు చేసి, కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సరైన ప్రణాళిక లేకుండా పేదల గృహ నిర్మాణాలను పూర్తి చేయలేదన్నారు. రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను రాజముద్రతో జారీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పంచాయతీల నిధులు పంచాయతీ సిబ్బందికి తెలియకుండానే మయంలో చేసిందన్నారు. ఉపముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని, రాష్టంలోని గ్రామాలలో 5 వేల కిలోమీటర్ల మేర రోడ్లు, ప్రతీ ఇంటికీ త్రాగునీటి పైప్ కనెక్షన్ అందిస్తున్నరన్నారు.

# వాసవి మాత అన్నదాన సత్ర చైర్మన్గా పువ్వాడి భాస్కర్



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కొలను భారతీదేవి క్షేత్ర పరిసరాల్లో ఉన్న వాసవి మాత అన్నదాన సత్రం చైర్మన్ గా నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆత్మకూరు పట్టణానికి చెందిన పువ్వాడి భాస్కర్ ను ఆ సంఘ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం వాసవి మాత అన్నదాన సత్రం నందు చైర్మన్ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ మాట్లాడుతూ కొలను భారతి క్షేత్రానికి అమ్మ వారి దర్శనార్థం వచ్చే భక్తులకు అన్నదానంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామన్నారు. వాసవి మాత అన్నదాన సత్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం వాసవి మాత అన్నదాన సత్రం నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. తదుపరి ఆ సంఘ నాయకులు ఆయనను పూల మాలలు, దుశ్శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో శ్రీశైల వాసవీ సత్రముల సముదాయాల ప్రధాన కార్యదర్శి ఇల్లూరు లక్ష్మయ్య, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కర్నూలు జిల్లా అధ్యక్షులు నాగేళ్ల రాజగోపాల్, శ్రీశైలం వాసవీ సత్రముల సముదాయాల కార్యదర్శి పెరుమాళ్ల సుబ్రహ్మణ్యం, ఆత్మకూరు, నందికొట్కూరు ఆర్యవైశ్య సంఘముల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి కర్నూలు జిల్లా ఆర్యవైశ్య నాయకులు, తదితరులు హాజరయ్యారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.



**బీమవరం చీఫ్ బ్యూరో జనవరి 4 నంది పత్రిక** అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం జనవరి 5న కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవఎశీయిఎ. ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# దేశ చరిత్రలో రాష్ట్రంలో తొలిసారి విద్యుత్ చార్జీలు తగ్గించిన ఘనత సీఎం చంద్రబాబు దే.

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**

**నందికొట్కూరు జనవరి 4( నంది పత్రిక)** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షమ పథకాలు ప్రజలకు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధి ని పరుగు పెట్టిస్తూ ఇచ్చిన ప్రతి హామీలను అమలు చేస్తూ ప్రజలపై భారం పడకుండా విద్యుత్ చార్జీలు తగ్గించి రాష్ట్రంలో సుపరిపాలనకు నూతన వరవడికి శ్రీకారం చుట్టిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య కొనియాడారు. ఆదివారం పట్టణంలోనే పి ఫోర్ కార్యాలయంలో రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల తగ్గింపు పై ఎమ్మెల్యే గిత్త జయ సూర్య పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల భారం ప్రజల పై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి,గందరగోళం వంటివి ఎదుర్కొవడం గత పాలకుల పాప ఫలితమేనన్నారు. అయినా ఎన్ని ఒడిదుడుకులు ఉన్న ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత వైసిపి పాలనలో మూర?పు నిర్ణయాలతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలను నట్టేట ముంచి మోసం చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. నాడు విద్యుత్ కోతలతో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులకు గురై ఆ గమ్య గోచరమైన పరిస్థితి నెలకొనెలా చేశాడని, కానీ నేడు నాణ్యమైన విద్యుత్తు అందించడం జరుగుతుందన్నారు. నాడు విద్యుత్ వ్యవస్థను నిర్వీరం చేసిన అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం సంస్కరణలు చేపట్టి మిగులు విద్యుత్ దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. 2019,2024 కాలానికి మధ్య సంబంధించి 449 8 కోట్లు ట్రూ ఆప్ చార్జీలు వసూలు చేసేందుకు ఏపీ ఆర్ సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. గత పాలకుల మూర?పు నిర్ణయాల భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని చెప్పడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా ట్రూ డౌన్ అమల ద్వారా విద్యుత్ చార్జీలలో యూనిట్కు 13 పైసలు కూటమి ప్రభుత్వం తగ్గించిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ కు 3. 50 వసూలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్ కు 1.50 తగ్గిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. ఇలాంటి సుపరిపాలన మునుపేన్నడు చూడలేదని సమర్థముతో ఆయన పరిపాలన ఒక చంద్రబాబు నాయుడుకే సాధ్యమవుతుందన్న విషయాన్ని మరోసారి రుజువు చేశారని ఆయన అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ, సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతున్నమన్నారు. సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు ఎస్సీ ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ లు, బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి ఇంకో 20,000 అధిక సబ్సిడీతో కూటమి ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ప్రజా సంక్షమం రాష్ట్ర అభివృద్ధి రెండింటికి అధిక ప్రాధాన్యతిస్తూ కూటమి ప్రభుత్వం ప్రజా మెప్పును పొందుతూ ప్రజా ప్రభుత్వంగ పాలన కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షకీల్ అహ్మద్, టిడిపి జిల్లా నాయకుడు ఎస్ఎండి జమీల్, జూపాడు బంగ్లా మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, పగిడ్యాల టిడిపి మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, ఈఎం సురేంద్ర, రజిని కుమార్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, భరత్ రెడ్డి, కళాకర్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాతీయ కరాటే పోటీలలో గిరిజన ఆశ్రమ కళాశాల విద్యార్థినిలకు పతకాల జోరు.

**కేసముద్రం, జనవరి 04(నంది పత్రిక):** ఖమ్మం పట్టణ కేంద్రంలోని న్యూవిజన్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పల్లా జాన్ రాములు మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో కేసముద్రం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన ఆశ్రమ గురుకుల కళాశాల విద్యార్థినిలు అనేక పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.హర్షిత తెలిపారు. కరాటే పోటీలలో భాగంగా నిర్వహించిన అనేక విభాగాలలో అత్యంత ప్రతిభ చూపి 13 బంగారు, 13 వెండి, 11 రజత పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థినిలను, వారిని తీర్చిదిద్దిన న్యాయాను ఉపాధ్యాయురాలు విజయ నిర్మలను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



# మధ్యాహ్న భోజన జిల్లా స్థాయి వంటల పోటీలు.

**మహబూబాబాద్, జనవరి 04(నంది పత్రిక):** పాఠశాల విద్యాశాఖ మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం కింద జిల్లా స్థాయి వంటల పోటీలు ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహబూబాబాద్ లో నిర్వహించారు. జిల్లాలోని 18 మండలాల నుండి ఒక్కో మండలం ప్రాతినిధ్యం వహిస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోషకాహారం, సమతుల్యత, పరిశుభ్రత అంశాలను ప్రాతిపదికగా చేసుకుని పోటీలు నిర్వహించగా, ప్రథమ బహుమతి కురవి మండలం తెలంగాణ మోడల్ స్కూల్ నేరడకు, ద్వితీయ బహుమతి కేసముద్రం మండలం జెడ్పిహెచ్ఎస్ కల్వలకు, తృతీయ బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహబూబాబాద్‌కు లభించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి వి.రాజేశ్వర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ఎంతో రుచికరంగా, పరిశుభ్రంగా భోజనం సిద్ధం చేయడం అభినందనీయమని తెలిపారు. ఇదే విధమైన నాణ్యమైన ఆహారాన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, స్థానిక ప్రధానోపాధ్యాయులు భూక్య సిరినాయక్, మధ్యాహ్న భోజన జిల్లా ఇన్‌చార్జి గణేష్ పాల్గొన్నారు. పోటీలకు జడ్జీలుగా న్యూట్రిషన్ నిపుణులు శ్రీనివాస్, దీప్తి వ్యవహరించారు.



# గండికోట ఉత్సవాలను విజయవంతం గా నిర్వహిద్దాం



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జనవరి 11, 12, 13 తేదీల్లో వైభవంగా గండికోట ఉత్సవాల నిర్వహణ.

**వై ఎస్ ఆర్ కడపచీఫ్ బ్యూరో,జనవరి 4 :నంది పత్రిక** రాయలసీమ చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే గండికోట cగండికోట ఉత్సవాలc ను అత్యంత వైభవంగా నిర్వహించేలా ప్రత్యేక కార్య చరణ ప్రణాళికలు రూపొందించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం గండికోట ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా అధికారులతో, ఈవెంట్ నిర్వహక ప్రతినిధులు, జిల్లా పర్యాటక శాఖ, ఏపిటిడిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గండికోట పర్యాటక ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టే అన్ని రకాల కార్యక్రమాలకు సంబంధించిన మ్యాపులను ఈవెంట్ మేనేజర్లు ప్రదర్శించగా.. జిల్లా కలెక్టర్ వాటిపై పలు సూచనలు, సలహాలను అందించారు. పనుల నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా.. రాయలసీమ వైభావాన్ని, గండికోట చారిత్రక ప్రాశస్త్యాన్ని వివరించే అన్ని రకాల కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.

**అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..** జనవరి 11, 12, 13 తేదీల్లో జరగనున్న గండికోట పర్యాటక ఉత్సవాలను జిల్లా పర్యాటక, చారిత్ర, సాంస్కృతిక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసేలా, దేశం నలు దిక్కులా చాటేలా.. ఉత్సవాల నిర్వహణ ను విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయం తో పని చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు హైదరాబాద్, బెంగుళూరు లకు చెందిన ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ స్టుడెంట్స్, విసిలను ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం అలాగే ఫోటోగ్రఫీ,వీడియోగ్రఫీ, చిత్ర కళలపై పర్ఫార్మెన్స్, పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవాలు జరిగే మూడు రోజుల పాటు.. ఉదయం 5.30 గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు వివిధ అంశాలపై ప్రదర్శనలు ఉంటాయన్నారు. మొదటి రోజు రాయలసీమ ప్రాంత చారిత్రక, స్థానికత సాంస్కృతిక వైభవాన్ని తలపించేలా వేదికపై కథలు చెప్పడం,నృత్య రూపకాలను ప్రదర్శించడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక నిర్ణీత ప్రదేశంలో అడ్వెంచర్ స్పోర్ట్ తోపాటు సాంస్కృతిక క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు.రెండవ రోజు రాయలసీమ వంట రుచుల పోటీలునిర్వహించడం జరుగుతుందని ఇందులో ఏవైనా పాల్గొనే అవకాశాన్ని కల్పించడంజరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలకు సంబంధించి గండికోట భౌగోళిక అంశాలు, ప్రకృతి అందాలు, గండికోట చారిత్రక వైభవాన్ని ఉట్టి పడేలా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో వాయిస్ ఓవర్, కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందన్నారు. అంతే కాకుండా ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా.. ప్రఖ్యాత మ్యూజిషన్ లను కూడా ఆహ్వానించి లైవ్ షోను కూడా ప్రదర్శించే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రత్యేకంగా గండికోట ఉత్సవాలకు సంబంధించి హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్



పాయింట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంటాక్ సంస్థ ఆధ్వర్యంలో గండికోట సాంస్కృతిక వైభవాన్ని తెలిపే కల్చర్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సౌకర్యాలను సంతృప్తి స్థాయిలో తాత్కాలిక వసతి గృహాలు, అన్ని రకాల రుచులతో కూడిన ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పర్యాటకులకు సంతృప్తి కరమైన అనుభూతిని అందించేలా కార్యక్రమాలను తీర్చిదిద్దాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ముందస్తు మీడియా ప్రచారం, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ,డ్వామా,డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆది శేషా రెడ్డి, రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్, డీపీపీ రాజ్యలక్ష్మి, రిమ్స్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఏపీ టిడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం,డీఈ పెంచలయ్య, ఎపిఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ చంద్రశేఖర్, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడుకొండలు, జిల్లా ఫైర్ ఆఫీసర్ ధర్మారావు, ఇంటాక్ ప్రతినిధి చిన్నపరెడ్డి, విజ్ క్రాఫ్ట్ ఈవెంట్ మేనేజ్మెంట్ డిజిఎం నంద కుమార్, మేనేజర్ ఉర్భీ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.





**కేసముద్రం, జనవరి 04(నంది పత్రిక):**కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆదివారం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ప్రాంతీయ రవాణా అథారిటీ జిల్లా సభ్యులు రావుల మురళి లను మర్యాదపూర్వకంగా కలిసిన కేసముద్రం మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శాల్వాతో సత్కరించి, నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లి అశోక్ యాదవ్, ఉపాధ్యక్షుడు ధరావత్ భీమా నాయక్, గౌరవ అధ్యక్షుడు గుగులోత్ వీరన్న నాయక్, ట్రెజరర్ జలగం వెంకటేశ్వర్ రావు, కోశాధికారి భుక్య అత్తిరాం నాయక్, సహాయ కార్యదర్శి చీరబోయిన యాకన్న యాదవ్, కార్యవర్గ సభ్యులు శివాజీ, నాగరాజు, శ్రీనివాస్, దశరథం, రాజు, శ్రీకాంత్, ఎండి గోరెమియా, ఎండి మహబూబ్, రవి, బిక్షపతి, రాంబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొన్న కవి దండు శ్రీనివాస్.





**కేసముద్రం, జనవరి 04(నంది పత్రిక):**ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో జనవరి 3, 4, 5 తేదీలలో మూడు సార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత, ఆంధ్రప్రదేశ్ సారస్వత పరిషత్ అధ్యక్షులు, పద్మశ్రీ డా.గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించబడిన 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామానికి చెందిన వర్ధమాన కవి దండు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ మహాసభల్లో భాగంగా జనవరి 3వ తేదీన నిర్వహించిన కవి సమ్మేళనంలో దండు శ్రీనివాస్ తెలుగు భాష యొక్క ఔన్నత్యం, సంస్కృతి పరిరక్షణ, భవిష్యత్ తరాలకు మాతృభాష ప్రాధాన్యత వంటి అంశాలపై తన కవితను శీర్షికతో సహా వినిపించి సభికులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వర్ధమాన కవి దండు శ్రీనివాస్ ని కార్యక్రమ నిర్వాహకులు శాలువాతో సత్కరించి, 3వ ప్రపంచ తెలుగు మహాసభల లోగో మెడల్ తో పాటు ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమీనాపురం గ్రామస్తులు స్పందిస్తూ గ్రామస్థాయి నుంచి ప్రపంచ తెలుగు మహాసభల వేదికకు చేరుకోవడం గర్వకారణమని, తెలుగు భాషపై ఆయనకు ఉన్న నిబద్ధత ప్రశంసనీయమని, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న కవి దండు శ్రీనివాస్ మరిన్ని ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని హర్షం వ్యక్తం చేశారు. దండు శ్రీనివాస్‌కు గ్రామస్థాయి నుంచి విస్తృతంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## లక్ష్మపురంలో ఘనంగా ఎంపీ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు.



**నందికొట్కూరు జనవరి 4( నంది పత్రిక)** పగిర్యాల మండల పరిధిలోని లక్ష్మపురం గ్రామంలో ఆదివారం నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరమ్మ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని టిడిపి ఎంపీ వర్గీయులు సర్పంచ్ సిరిగిరి సుజాత , సురేష్ రెడ్డి, మహమ్మద్ భాషా పగడం రాఘవయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా పేలుస్తూ తమ అభిమాన నాయకురాలు ఎంపీ బైరెడ్డి శబరి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు కుమ్మరి లక్ష్మన్న, బలరాం, తిరుపతయ్య,జమ్మన్న, గంగన్న, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, పెద్ద మద్దిలేటి గౌడ్, బోయ నడిపి స్వామన్న, సురేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక)** జనవరి 4 కుప్పం మండలం పైపాళ్యం పంచాయితీ పరిధిలో తంగేడి కుప్పం గ్రామంలో బెంగళూరు సాఫ్ట్ వెర్ ఉద్యోగి సందీప్ కుమార్ తన సొంత భూమిలో ప్రకృతి వ్యవసాయ క్షత్రాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి సందర్శించి వివరాలు తెలుసుకొని సలహాలు సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు ఆరోగ్యకరమని పేర్కొన్నారు. రసాయనలతో కాకుండా ప్రకృతి ద్వారా పండించే వ్యవసాయం రైతులందరూ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, నడుమూరు సర్పంచ్ సంతోష్, యువ నాయకులు యూనిట్ ఇంచార్జ్ గిరిధర్, భరణి, బీరప్ప, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## మన 'తేజస్' యుద్ధ విమానం తొలి గగన విహారానికి 25 ఏళ్లు

భారత రక్షణ రంగ చరిత్రలో ఇదొక సువర్ణాధ్యాయం. స్వదేశీ పరిజ్ఞానంతో, పూర్తి స్థాయి భారతీయ సాంకేతికతతో రూపొందిన తేజస్ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎల్సీఏ) నింగికెగిసి నేటికి సరిగ్గా 25 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఆదివారం ప్రత్యేక సందేశాన్ని విడుదల చేసింది. ఏడీఏ శాస్త్రవేత్తలు, హెచ్ఏఎల్ ఇంజనీర్లు, టెస్ట్ పైలట్ల కృషి వల్లే ఈ అద్భుతం సాధ్యమైందని, ఆత్మనిర్భర్ భారత్ సాధనలో ఆకాశమే హద్దు అని ఐఏఎఫ్ కొనియాడింది.

# భగవద్గీత జీవనగీత

### -ఇంటింటికి భగవద్గీత కార్యక్రమం

### -బాణాల లక్ష్మీనారాయణ ఆచార్యులు



**ఆత్మకూరు. జనవరి 04 . (నంది పత్రిక ):**సామాజిక సేవకులు బాణాల లక్ష్మీ నారాయణార్యులు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, ఆత్మకూరు పట్టణం, వడ్లవీధిలో వెలసిన శ్రీ కాళికామాత ఆలయం నందు ఇంటింటికి భగవద్గీత పేరుతో భగవద్గీత గ్రంథ వితరణ జరిగింది. ఉదయం ముందుగా గోపూజ, గణపతిపూజ, పుణ్యహావాచనం, శివ సహస్ర లింగార్చన, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణతో పాటు సాయంత్రం ఇంటింటికి భగవద్గీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులు కర్నూలు ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు మార్కండేయాచారి, మారం భానుమూర్తి, విశిష్ట అధితులు యూనియన్ బ్యాంకు విశ్రాంత మేనేజర్ పరశురాముని రామకృష్ణ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, ఆర్. ఎస్.ఎస్. ఆత్మకూరు ప్రముఖ్ చిలకల వాసుదేవరెడ్డి పాల్గొని భగవద్గీత ఆవశ్యకత గురించి వివరించారు. భగవద్గీత జీవనగీతఅని, మృత్యుభయాన్ని తొలగించి, సన్మార్గాన నడిపింపచేసే శక్తి భగవద్గీతకు మాత్రమే ఉన్నదని చాటారు. ఈ కార్యక్రమంలో తర్లుపాటి మల్లికార్జున, తుపాకుల రాఘవాచారి బొల్లు చిన్న లింగమూర్తి, అనిల్ కుమార్, బొల్లు రాఘవేంద్ర, తిరుపతి సంస్కృత విద్యాపీఠం విద్యార్థిని బాణాల కావేరి, బాణాల చందన, తుపాకుల గిరిజాదేవి, బొల్లు సునయన, సురేఖ, సుమలత, లీలావతమ్మ, దుర్గతో పాటు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భగవద్గీత వితరణ అనంతరం భక్తాదులందరికీ అల్పాహార ప్రసాదాలను అందించారు.







## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో లూయి బ్రెయిలీ జయంతి.



**కేసముద్రం, జనవరి 04(నంది పత్రిక):**జనవరి 04 లూయి బ్రెయిలీ జయంతిని కేసముద్రం మండల కేంద్రం చైతన్య నగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్ పాల్గొని మాట్లాడుతూ లూయి బ్రెయిలీ అంధుల పితామహుడుగా అంధులకు అక్షరాల లిపినీ తయారుచేసి చదువుకునే అవకాశం కల్పించిన గొప్ప వ్యక్తి కనుగొన్న వ్యక్తి లూయా బ్రెయిలీ జయంతి వేడుకను ప్రతి ఒక్కరూ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు వల్లందాస్ యేసయ్య, జల్లె రమేష్, వల్లందాస్ యాకమ్మ, వల్లందాస్ ఎల్లమ్మ, ఇమ్మడి విజయ, కొమ్ము కమలమ్మ, కొమ్ము సుకన్య, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షురాలిని మర్యాద పూర్వకంగా కలిసిన నీలం దుర్గేష్.

**కేసముద్రం, జనవరి 04(నంది పత్రిక):**ఇటీవలే నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్ ముదిరాజ్ ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు భూక్య ఉమా–మురళి నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా రవాణా అథారిటీ మెంబర్ రావుల మురళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ జెడ్పీటీసీ కదిర సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు, కనుకల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# కేసముద్రంలో మస్త్ మజా

## సంక్రాంతి సంబరాల షూటింగ్.







**కేసముద్రం, జనవరి 04(నంది పత్రిక):**దూరదర్శన్ యాదగిరి చానల్లో ప్రసారం అవుతున్న మస్త్ మజా కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి సంబరాల చిత్రీకరణను రెండు రోజులుగా కేసముద్రం మున్సిపల్ పరిధి లోని కేసముద్రం విలేజ్ పరిసరాలలో చేపట్టారు. మస్త్ మజా ప్రోగ్రాం నిర్మాత ముండ్మూర్ గీత ఆధ్వర్యంలో మహిళలచే అందమైన రంగవల్లులు, కుస్తీ మస్తీ, కాళ్లకు కడియాలు, నృత్యాలను, సంక్రాంతి సాంప్రదాయమైన గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల పాటలను చిత్రీకరించారు.

ఈ కార్యక్రమాలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. 71 ఎపిసోడ్లు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న మస్త్ మజా తెలంగాణలోని అన్ని ప్రాంతాల మహిళల అభిమానాన్ని చూరగొన్నదని ప్రోగ్రాం నిర్మాత ముండ్మూర్ గీత తెలిపారు. ఈ చిత్రికరణలో ప్రొడక్షన్ అసిస్టెంట్స్ జి.శ్రీనివాస్, కుమారి, ఆడియో బి.కృష్ణమూర్తి, కె.మునిరాజ్, కెమెరా బి.రవీంద్ర, ఎ.కుమారస్వామి, ఎండి అహమ్మద్, యాదయ్య, ఎన్.రాజేంద్రప్రసాద్, యాంకర్ శైలేష్, కార్యక్రమ స్థానిక కన్వీనర్ లక్కాకుల అనిల్ కుమార్ తదితర దూరదర్శన్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు రోజుల చిత్రీకరణకు సహకరించి, ఆదరించిన కేసముద్రం విలేజ్ మున్నూరు కావులకు దూరదర్శన్ బృందం కృతజ్ఞతలు తెలిపారు.









# ఆలయ నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి.



**పాణ్యం, జనవరి04(నంది పత్రిక):–** పాణ్యం మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ కొత్తూరు సుబ్బరాయుడు స్వామి సన్నిధిలో సిజిఎఫ్ నిధులతో నిర్మిస్తున్న నాగలింగేశ్వర స్వామి ఆలయాన్ని త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ఎస్ ఇ సతీష్ అన్నారు. ఆలయాన్ని కోటి 25 లక్షల రూపాయలతో పునర్నిర్మిస్తున్నట్లు త్వరలోనే పనులు పూర్తిచేసి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కలగ చేస్తామని ఆలయ ఈవో రామకృష్ణ తెలిపారు. ఈరోజు స్వామివారిని తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎక్సైజ్ శాఖ జాయింట్ డైరెక్టర్ బ్రహ్మ శాస్త్రి దర్శించుకున్నారు . వారికి ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి మరియు దేవస్థాన సిబ్బంది సుబ్బారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# మనిషి ప్రాణాలను రక్షించే హెల్మెట్ ధరించడం మన బాధ్యత.

### ఎస్ఐ నరేంద్ర. ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్.



**నందికొట్కూరు జనవరి 4( నంది పత్రిక)** వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడు తప్పక హెల్మెంట్ ధరించడం మన బాధ్యతగా గుర్తించుకోవాలని ప్రమాద సమయంలో మనిషి ప్రాణాలను కాపాడడంలో ఎంతో తోడ్పాటును అందిస్తుందని , అదేవిధంగా సైబర్ మోసాలపై అప్రమత్తంగా ప్రజలు ఉండాలని ఎస్సై నరేంద్ర సూచించారు. ఆదివారం పగిద్యాల మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ఎస్సై నరేంద్ర బాల్య వివాహాలు, హెల్మెట్ వాడకం, గ్రామ శాంతి భద్రతలపై ప్రజలతో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గ్రామ ప్రశాంతత అనేది మన అందరి బాధ్యతని, అనవసరమైన గొడవలకు దిగి ఈర్ష్య ద్వేషాలు పెంచుకొని మనస్పర్ధలతో జీవించడం సరికాదన్నారు. సమన్వయంతో సోదర భావంతో మెలగాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలకు అతివేగం, ద్విచక్ర వాహనాలు హెల్మెంట్ ధరించకపోవడం , మద్యం సేవించి వాహనాల నడపడం వల్లే కారణం అవుతున్నాయి అన్నారు. ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు పాటిస్తూ నిర్దిష్ట వేగంతో, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని కోరారు. మొబైల్ ద్వారా ఆన్లైన్ మోసాలకు మోసగాళ్లు పాల్పడుతున్నారని, అనవసరమైన లింకులు ఓపెన్ చేసి తాంటలు తెచ్చుకొని ఇబ్బందుల గురి కావద్దని సూచించారు. బాల్య వివాహాలను ఎవరు ప్రోత్సహించరాదని అవి చట్ట వ్యతిరేకమని గమనించాలని ఆయన కోరారు. గ్రామ ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా విశ్రాంత శాస్త్రవేత్త జన్మదిన వేడుకలు

### పత్తి శాస్త్రవేత్త రవీంద్రనాథ్ ను సత్కరించిన పలు సంఘాలు

### నంద్యాల కీర్తిని ఇనుమడింపజేసిన డా.రవీంద్రనాథ్



**నంద్యాల బ్యూరో, జనవరి04(నంది పత్రిక):–** పత్తి పరిశోధనలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన విశ్రాంత శాస్త్రవేత్త డా.కాదర్ బాద్ రవీంద్రనాథ్ 91వ జన్మదిన వేడుకలు నంద్యాల పట్టణంలోని భారతీ సీడ్స్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాతృభాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.దీవి హయగ్రీవాచార్యులు, నంది రైతు సమాఖ్య అధ్యక్షులు రామసుబ్బారెడ్డి నేతృత్వంలో నిర్వహించిన రవీంద్రనాథ్ జన్మదిన వేడుకల కార్యక్రమంలో పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హయగ్రీవా చార్యులు మాట్లాడుతూ డా.రవీంద్రనాథ్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పత్తి శాస్త్రవేత్తగా వివిధ హోదాలలో సేవలందించారని బ్రహ్మ, నరసింహ వంగడాల సృష్టికర్తగా, రైతు బాంధవుడిగా ఆయన పేరుగాంచారని కొనియాడారు.శాస్త్రవేత్త రవీంద్రనాథ్ మాట్లాడుతూ గాంధేయవాదిగా పేరుగాంచిన తమ తండ్రి కాదర్ బాద్ నరసింగరావు నంద్యాల పట్టణ ప్రథమ మున్సిపల్ చైర్ ఫర్సన్ గా సేవలందించారని గుర్తు చేశారు.ఆయన సేవాస్ఫూర్తి తమకు మార్గదర్శకమన్నారు. నంది రైతు సమాఖ్య గౌరవ సలహాదారులుగా 25సం.లు అవిశ్రాంతంగా సేవలందించడం శ్లాఘనీయమన్నారు. పత్తి పరిశోధన జీవిత సాఫల్య అవార్డుతో పాటు 'భారతీయుడు'లాంటి ఎన్నో పురస్కారాలు ఆయన సాధించి నంద్యాల కీర్తిని ఇనుమడింపజేశారన్నారు. ఈ సందర్భంగా పలు సంఘాల ప్రతినిధులు శాలువాలు, పూలమాలలతో డా.రవీంద్రనాథ్ ను సత్కరించారు. కార్యక్రమంలో బ్రాహ్మణసేవా సమాఖ్య ప్రతినిధులు మురళీకృష్ణ, కేశవమూర్తి, శ్రీనిధి రఘువీర్ , రామచంద్రమూర్తి, వివిధ సాహితీ సంఘాల నాయకులు అన్నెం శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసమూర్తి,అవ్వారి శేషఫణి, డా.కిషోర్ కుమార్, డా.నీలం వెంకటేశ్వర్లు, రోటరీ క్లబ్ ప్రతినిధులు డి.వి సుబ్బయ్య, ప్రసాద్ , కవి నీలకంఠమాచారి, శాస్త్రవేత్త మాధవస్వామి, రైతు నాయకులు కృష్ణారెడ్డి, జయరామిరెడ్డి,ఓబుళపతి, హరినాథరెడ్డి,రామకృష్ణారెడ్డి,చంద్రశేఖరరెడ్డి, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరెడ్డి, బాలచంద్రుడు,హుస్సేన్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . (నంది పత్రిక ):**నంద్యాల నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో నంద్యాల ఈ ఎన్ సిఎస్, సాయిబాబా నగర్ ఎస్బిఎన్ శాఖ, నందికోట్కూర్, గిద్దలూరు, మరియు మార్కాపురంలో ఉన్న నారాయణ పాఠశాల విద్యార్థులు అందరూ ఈ పోటీలలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం ప్రశాంత్ కుమార్ ,అలాగే ఆర్.ఐ చంద్రమౌళీశ్వర రెడ్డి , జెడ్ సి శ్రీమతి దివ్యతేజని గారు, మరియు వివిధ శాఖల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఏజీఎం ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. చదువులంటే కేవలం పుస్తకాలతో కుస్తీపడటమే కాదు , బాలల సంపూర్ణ ఎదుగుదలకు బాటలు పరిచే ఆటలు ఆడటం ద్వారా స్ఫూర్తి సహనం, చురుకుదనం, ఏకాగ్రత , క్రమశిక్షణ కొత్తగా ఆలోచించడం వంటి లక్షణాలను పెంపొందిస్తాయి. అని ఏజీఎం శ్రీ ప్రశాంత్ కుమార్ గారు విద్యార్థులకు తెలియపరిచారు. స్పోర్ట్స్ పవన్ అరుణ్ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు జ్ఞానంతో పాటు విద్యార్థులు క్రీడలను కూడా వారి విద్యలో భాగంగా చేసుకోవాలి. ఇది దీర్ఘకాలంలో , ఇది కచ్చితంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇంకా క్రీడలు భవిష్యత్తులో చాలా ఉద్యోగ అవకాశాలను అందిస్తాయి. ఆరోగ్య ప్రయోజనాలతో పాటు , ఇది ఒక వ్యక్తిని క్రమశిక్షణ కలవాడిగా కూడా చేస్తుందని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను బహూకరించారు. ఉపాధ్యాయులు ,విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చాగలమర్రిలో ఘనంగా శ్రీ వాసవి ఇంటర్ కళాశాలలో

# 47వ వార్షికోత్సవ వేడుకలు





**నంది పత్రిక / చాగలమర్రి న్యూస్ ;** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణంలోని శ్రీ వాసవి ఇంటర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.శ్రీ వాసవి విద్యాసమాజం గౌరవ అధ్యక్షుడు మురికి వేణుగోపాల్ , అధ్యక్షులు క్రిష్ణం శివప్రసాద్ అధ్యక్షతన కళాశాల 47వ వార్షికోత్సవం నిర్వహించారు.ఆళ్ళగడ్డ డీఎస్పీ ప్రమోద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.శ్రీ వాసవి డిగ్రీ కళాశాల నుంచి ఇంటర్ కళాశాల వరకు డీఎస్పీ ప్రమోద్ ను గౌరవంగా స్వాగతం పలికారు.ఈ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులను అందజేసారు.అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.కళాశాల యాజమాన్యం డీఎస్పీ ప్రమోద్ ను శాలువ కప్పి సత్కరించారు. కళాశాల అధ్యాపకులు కలసికట్టుగా విశ్రాంతి ప్రిన్సిపల్ వేముల పోలిశెట్టికి , శాలువ కప్పి పూలమాల వేసి సన్మానించారు.కళాశాల పెద్దలు విద్యార్థులు మంచిగా చదివి ఉజ్వల భవిష్యత్ గా ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రమోద్ , ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవ అధ్యక్షుడు వంటేరు శ్రీనివాసు రెడ్డి , శ్రీ వాసవి ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ ఓబులేసు , కరెస్పాండెంట్ ఆర్.ఎస్ రమణ గుప్త , సెక్రటరీ టి.విద్యా సాగర్ , డైరెక్టర్ బి.మాధవ్ , వై.శివ రామ్ రెడ్డి , విశ్రాంతి రిటైర్డ్ ఎకనామిక్స్ లేక్చరర్ ఈ.రామకృష్ణ భగవాన్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ షాబుద్దీన్, కరెస్పాడెంట్ బడిగెంచల రఘురాం , సెక్రటరీ బొడ్డు పుల్లారెడ్డి , ట్రెజరర్ రామశేషయ్య , విద్యార్థిని , విద్యార్థులు , నాన్ టీచింగ్ స్టాఫ్ , తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీల తగ్గింపు.

## ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి



**డోన్, జనవరి04(నంది పత్రిక):-** విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు.ఆదివారం డోన్ పట్టణం లోని ఆయన కార్యాలయం లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తు ప్రజల మన్ననలను పొందుతుందన్నారు.'ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనప్పటికి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తు.. ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళం వంటివి ఎదుర్కొంది. జగన్ రెడ్డి తన ప్రమాణ స్వీకర రోజున విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గించేస్తానని ప్రగల్భాలు పలికారు కానీ, అధికారంలో ఉన్న తన ఐదేళ్ల ఆరాచక పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు భారం ప్రజలపై మోపాడని అన్నారు. విద్యుత్ కోతలతో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులకు గురై అగమ్యగోచరమైన పరిస్థితి నెలకునేలా చేశాడు. కమీషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి.. వారి జేబులు నింపుకున్నారు. ఇలాంటి మూర్ఖపు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల కోట్లు అప్పులు మిగుల్చారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిర్వీర్యం అయిన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు సంస్కరణ చేపడుతుందని,ఎన్నికల సమయంలో మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేదేలేదని హామీ ఇచ్చారు.అన్నట్లుగానే అధికారంలోకి వచ్చిన తరువాత రూ.వేల కోట్ల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించింది.తాజాగా 2019-2024 మధ్య కాలానికి సంబంధించి రూ. 4,498 కోట్లు ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేసేందుకు ఏపీఆర్సీ కూటమి ప్రభుత్వానికి లేఖ రాసింది.కానీ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడం ఒక చారిత్రాత్మక నిర్ణయం.1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారి ట్రూడౌన్ ఛార్జీలు నమోదు కావడం ముఖ్యమంత్రి చేపడుతున్న విద్యుత్ సంస్కరణలే ముఖ్య కారణం.జగన్ రెడ్డి పాలనలో అక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూళ్లుచేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.1.50లకు తగ్గిస్తూ ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకున్నారు.జగన్ రెడ్డి పాలనలో రూ.5.19లకు విద్యుత్ కొనుగోలు చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 4.70లకు కొనుగోలు చేస్తుంది. రోజురోజుకు మారుతున్న కాలానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం తక్కువ ధరకే విద్యుత్తు కొనుగోలు చేస్తుంది.అంతే కాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతనిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యం ముందుకు సాగుతున్నారు. సోలార్ పవర్ ను ప్రోత్సాహించేందుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్టాప్స్, బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి ఇంకో రూ.20 వేలు అధిక సబ్సిడీతో కూటమి ప్రభుత్వం ఇస్తుంది అన్నారు.

# కొల్లబావాపురం గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ చేపట్టిన పోలీసులు.

### 30 లీటర్ల నాటు సారా స్వాధీనం.. కేసు నమోదు. ఎస్సై మణికంఠ. బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్.



**నందికొట్కూరు జనవరి 4( నంది పత్రిక)** నందికొట్కూరు మండల పరిధిలోని కొల్లభావాపురం గ్రామంలో ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ మరియు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు ఆదివారం బ్రాహ్మణకొట్కూరు ఎస్సై మణికంఠ తన సిబ్బందితో కలిసి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానితుల ఇళ్లపై సోదాలు నిర్వహిస్తుండగా ఓ ఇంటి వద్ద మహిళ పోలీసులను చూసి పారిపోతుండగా అనుమానించడంతో ఆమె ఇంటి పరిసరాలలో సోదాలు నిర్వహించడం జరిగింది. సాతుపాటి రామేశ్వరి ఇంటి పరిసరాల్లో 30 లీటర్ల నాటసార లభ్యం కావడంతో వాటిని స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మణికంఠ తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీల తగ్గింపు

## మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 4 ( నంది పత్రిక )** విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చర్యలు తీసుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక నంద్యాల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తు ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనప్పటికి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తు.. ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిందన్నారు. గడిచిన ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళం వంటివి ఎదుర్కొందని విద్యుత్ అనేది ప్రభుత్వానికి రాజకీయ అస్త్రం కాదు, ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగం అని . అలాంటి రంగాన్ని మూర్ఖపు నిర్ణయాలతో అప్పులపాల పాలు చేశారన్నారు. 2019లో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారని అన్నారు. జగన్ రెడ్డి తన ప్రమాణ స్వీకర రోజున విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గించేస్తానని ప్రగల్భాలు పలికారని కానీ, అధికారంలో ఉన్న తన ఐదేళ్ల ఆరాచక పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు భారం ప్రజలపై మోపాడని అన్నారు. విద్యుత్ కోతలతో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులకు గురై అగమ్యగోచరమైన పరిస్థితి నెలకునేలా చేశాడని మంత్రి ఫరూక్ విమర్శించారు



# స్టార్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణం స్థానిక నందమూరినగర్ లోని స్టార్ సొసైటీ నేత సుభాష్ చంద్రబోస్ ఆవాసియ విద్యాలయ బుడగ జంగాల హాస్టల్ నందు ఎరుకల రాజేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అణగారిన విద్యార్థులకు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి జన్మదిన సందర్భంగా హాస్టల్ నందు కేకు కట్టు చేసినా అనంతరము విద్యార్థిని విద్యార్థులకు కలర్ రైస్,చికెన్, అరటిపండు భోజనాలు ఏర్పాటు చేశారు.ఎరుకల రాజేశ్వరమ్మ మాట్లాడుతూ బైరెడ్డి శబరి నంద్యాల ప్రజలకు ఎంతో సేవలందిస్తు నారని మినరల్ వాటర్ ప్లాంట్లు, రైలు సదుపాయాలు మెడికల్ సదుపాయాలు ఆమె పేద ప్రజలకు ఎంతో సహాయం చేయుచున్నారు.కాబట్టి ఆమె మరి ఎన్నో సేవ కార్యక్రమాలుచేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో స్టార్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గడ్డం సుబ్బరాయుడు, హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మి, లక్ష్మీదేవి, కమలాభి, హుస్సేన్ బి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంపీ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలు





**నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని స్థానిక జగజ్జనని నగర్ ఆరవ వార్డులో ఉన్న డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కార్యాలయం దగ్గర హ్యూమన్ రైట్స్ మహిళా అధ్యక్షురాలు, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు వహీదా ఆధ్వర్యంలో, ఆమె సహకారంతో దివ్యాంగుల మధ్య కేకు కటింగ్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సేఫ్టీ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథరెడ్డి , రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పర్లా దస్తగిరి హాజరయ్యారు.అనంతరం నరహరి విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ... నంద్యాల ఎంపీ శ్రీమతి బైరెడ్డి శబరికి దివ్యాంగులు సహాయం చేయడం అంటే చాలా ఇష్టమని, దివ్యాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలను దివ్యాంగులకు అందేలా చూస్తామని, ఎంపీ బైరెడ్డి శబరి సహకారంతో దివ్యాంగులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పర్లా దస్తగిరి మాట్లాడుతూ ఎంపీ బైరెడ్డి శబరి కేంద్రం నుండి రాష్ట్రానికి ఎక్కువ శాతం నిధులు వచ్చేలా కృషిచేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. టిడిపి మహిళా నాయకురాలు వహీదా మేడం మాట్లాడుతూ దివ్యాంగులకు ఎంపీ బైరెడ్డి శబరి ఎంపీ నిధుల నుండి బ్యాటరీట్రై సైకిల్స్, వయోవృద్ధులకు వీల్ చైర్స్ వాకర్సు, దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం దివ్యాంగులకు రంజాన్ తోఫా తో పాటు, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ రోజున కూడా దివ్యాంగులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు దివ్యాంగులకు చేస్తానని అన్నారు. అనంతరం 50 మంది నిరుపేద దివ్యాంగులకు నిత్యవసర సరుకులతో పాటు అన్నవితరణ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, డిజేబుల్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి జహీరుద్దీన్, సభ్యులు బాల తిమ్మయ్య, అబ్దుల్ హమీద్, వినోద్, ఖలీల్ పాల్గొన్నారు.

# ఉచిత డయాబెటిక్ రెటినోపతి అవగాహన సదస్సు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . (నంది పత్రిక ):**సమాజం పట్ల మా సామాజిక బాధ్యతలో భాగంగా, మేము స్వామి నేత్రాలయం స్కిన్ కేర్ సెంటర్ తరపున డాక్టర్ ఎన్. పెదస్వామి ఎన్. సుభద్ర దేవి ఛారిటబుల్ సొసైటీని ప్రారంభించాము. శ్రీ సత్యసాయి సేవా సమితి సహాయంతో ప్రతి నెలా 20 నుండి 30 ఉచిత కంటి శుక్లాల శస్త్రచికిత్సలు చేస్తున్నాము. మధుమేహం మరియు దాని వల్ల కలిగే అంధత్వం పెరుగుతున్న దృష్ట్యా, మేము ఈ సంవత్సరం ఉచిత డయాబెటిక్ రెటినోపతి అవగాహన మరియు స్క్రీనింగ్ శిబిరాలను ప్రారంభించాము. డాక్టర్ ఉదయశంకర్ మార్గదర్శకత్వం మరియు సహాయంతో మేము యర్రగుంట్ల, ఉడ్మాల్పురం, పన్యం మరియు రేవనూరులో ఈ శిబిరాలను నిర్వహించాము. గత నెలలో మేము గెలివి వెంకటేశ్వర విద్యాలయం మరియు శ్రీ శారదా విద్యాపీఠంలోని పాఠశాల విద్యార్థులకు ఉచిత స్క్రీనింగ్ నిర్వహించాము. ఈ రోజు మేము ఉపాధ్యాయులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచిత డయాబెటిక్ రెటినోపతి అవగాహన మరియు స్క్రీనింగ్, అలాగే ఉచిత చర్మ సంరక్షణ శిబిరాన్ని నిర్వహించాము.సుమారు 100 మంది సభ్యులు (ఉపాధ్యాయులు మరియు వారి కుటుంబ సభ్యులు) మా సేవలను ఉపయోగించుకున్నారు.



## ప్రతినెలా 5 వేల మంది ఉద్యోగుల తొలగింపు... అసలు కారణం చెప్పిన జొమాటో సీఈవో

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటోలో ప్రతినెలా దాదాపు 5,000 మంది గిగ్ వర్కర్లను తొలగించడం వెనుక ఉన్న అసలు కారణాన్ని కంపెనీ సీఈవో దీపిందర్ గోయల్ వెల్లడించారు. మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడటం వల్లే వారిని తొలగించాల్సి వస్తోందని ఆయన స్పష్టం చేశారు. కేవలం తొలగింపులే కాకుండా, ప్రతి నెలా సుమారు 1.5 లక్షల నుంచి 2 లక్షల మంది వర్కర్లు స్వచ్ఛందంగానే ప్లాట్‌ఫామ్‌ను వీడి వెళుతున్నారని ఆయన తెలిపారు. యూట్యూబర్ రాజ్ శ్యామానీతో జరిపిన ఒక వీడియో పాడ్‌కాస్ట్‌లో గోయల్ ఈ వివరాలను పంచుకున్నారు. గిగ్ వర్క్‌ను చాలామంది ఒక తాత్కాలిక ఉపాధిగానే భావిస్తున్నారని, అందుకే ఇంత పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా వెళ్లిపోతున్నారని ఆయన విశ్లేషించారు. ఇదిలా ఉండగా, మెరుగైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితులు, భద్రతా కవరేజీ వంటి డిమాండ్లతో జొమాటోతో సహా పలు క్విక్ కామర్స్, ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లకు చెందిన గిగ్ వర్కర్లు నూతన సంవత్సర వేడుకల

# వెనిజులాపై అమెరికా బరితెగింపు

-- డ్రగ్స్ పేరుతో చమురు కోసం దాడి
-- కారకస్ సహా పలు ప్రాంతాల్లో బాంబుల మోత
-- దేశంలో అత్యవసర పరిస్థితి
-- అమెరికా కస్టడీలో మదురో దంపతులు
-- తమ నేత ఆచూకీ చెప్పాలన్న వెనిజులా
-- అమెరికాది క్రిమినల్ చర్య అంటూ ఖండన
-- ట్రంప్ దూకుడును ఖండించిన దేశాలు

**కారకస్ చీఫ్ బ్యూరో జనవరి 4 నంది పత్రిక** మొత్తానికి అందరూ ఊహిస్తున్నదే జరిగింది. చమురుపై పెత్తనం కోసం తమకు పక్కలో బల్లెంలా నిలిచిన వెనిజులాపై అమెరికా దారుణంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారు జామున రాజధాని కారకస్ నగరంపై అమెరికా సైనిక బలగాలు పెద్ద ఎత్తున దాడులు జరిపాయి. అధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను దేశం నుంచి తరలించాయి. వారిద్దరూ తమ అధీనంలోనే వున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించిన ట్రంప్, అమెరికా లా ఎన్‌ఫోర్స్‌మెంట్ బలగాల సహకారంతో పని పూర్తి చేశామన్నారు. మదురోపై క్రిమినల్ అభియోగాల విచారణ వుంటుందని చెప్పారు. వెనిజులాలోని పలు రాష్ట్రాల్లో కూడా దాడులు జరిగినట్లు వార్తలందాయి. శనివారం తెల్లవారు జాము నుంచి చాలా వేగంగా ఈ పరిణామాలన్నీ చోటు చేసుకున్నాయి. వెనిజులా గగనతలాన్ని ఉపయోగించవద్దంటూ దాడులకు ముందుగానే అమెరికా విమానయాన సంస్థలకు హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు దేశంలోని పలు ప్రాంతాల్లో సైనిక స్థావరాలు, నివాస సముదాయాలే లక్ష్యంగా దాడులు జరిగాయని వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రొడ్రిగజ్ తెలిపారు. ప్రభుత్వ టీవీతో టెలిఫోన్‌లో మాట్లాడుతూ ఆమె, తమ అధ్యక్షుడు ఆయన భార్య జీవించి వున్నారా లేదా చెప్పాలని, ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. అమెరికా ఆర్మీలో అత్యున్నత మిషన్ యూనిట్ అయిన ఎలైట్ డెల్టా ఫోర్స్ సభ్యులు మదురో దంపతులను కస్టడీలోకి తీసుకున్నట్లు మీడియా వార్తలు పేర్కొన్నాయి. కాగా అమెరికా మిలటరీ చర్యను పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి. అంతర్జాతీయంగా తీవ్ర నిరసనలు వ్యక్త మవుతున్నాయి. తొలుత శనివారం తెల్లవారు జామున రాజధాని నగరంలో ఏడు చోట్ల పేలుళ్ళు సంభవించాయి. నగరంలో పలు చోట్ల దట్టమైన పొగ కమ్ముకున్న, ప్రజలు వీధుల్లో పరుగులు పెడుతున్న దృశ్యాలు కనిపించాయి. కారకస్ గగనతలంలో పలు అమెరికా చినూక్ మిలటరీ హెలికాప్టర్లు చక్కర్లు కొడుతున్న వీడియోతో సహా ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో పలు వీడియోలు బయటకు వచ్చాయి. బాంబు దాడుల కారణంగా కారకస్‌లోని మిలటరీ బేస్‌తో సహా పలు ప్రాంతాల్లో అంధకారం అలుముకుంది. తక్కువ ఎత్తులో ఎగురుతున్న విమానాల శబ్దాలు కూడా వినిపించాయని అధికారులు తెలిపారు. నెలల తరబడి తమపై ఒత్తిడి తేవడానికి ప్రయత్నాలు సాగించిన ట్రంప్ చివరకు పౌర, సైనిక స్థావరాలపై దాడులకు తెగించారని మదురో ప్రభుత్వం విమర్శించింది. దేశంలో అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్లు ప్రకటించింది. పెద్ద ఎత్తున సైనిక బలగాలను మోహరించినట్లు తెలిపింది. పదాతి, నావికా, వైమానిక బలగాలను అప్రమత్తం చేసినట్టు తెలిపింది. 'మన గడ్డపై అమెరికా బలగాలు విచక్షణారహితంగా దాడులకు బరితెగించాయి. వారి యుద్ధ విమానాల నుంచి క్షిపణులు, రాకెట్లు మన ప్రజల ఆవాసాలపై విరుచుకుపడుతున్నాయి." అని వెనిజులా రక్షణ మంత్రి వ్లాదిమిర్ పాడ్రినో లోపెజ్ సోషల్ మీడియాలో వీడియో ప్రకటన చేశారు. దక్షిణ కారకస్‌లోని అతి పెద్ద మిలటరీ సముదాయంపై, మిరాండా, అరగ్వా, లా గుయిరా, రాష్ట్రాల్లో కూడా దాడులు జరిగాయని లోపెజ్ తెలిపారు. ఈ దాడులతో జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాలను అంచనా వేస్తున్నట్టు తెలిపారు.

**ఆయిల్‌పైనే గురి..** గత కొంతకాలంగా వెనిజులాను అన్ని వైపుల నుండి అణచివేయడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యలు తీసుకుంటూనే వున్నారు. కరేబియా సముద్ర జలాల్లో ప్రధానంగా వెనిజులా తీరంలో మిలటరీ బలగాలను గణనీయంగా పెంచుతూ వచ్చారు. పైగా వెనిజులాపై తన చర్యలకు భిన్నమైన వాదనలు చెబుతూ వచ్చారు. డిసెంబరులో ఆమోదించిన అమెరికా జాతీయ భద్రతా వ్యూహంలో కూడా తన వైఖరిని చాలా స్పష్టంగా వెల్లడించారు. మదురో పదవి నుండి వైదొలగితే బాగుంటుందని లేకపోతే రోజులు లెక్కపెట్టుకోవాల్సిందేనంటూ హెచ్చరికలు కూడా చేశారు. మాదకద్రవ్యాల ముఠాలను కట్టడి చేయడం కోసమే ఇదంతా చేస్తున్నట్లు పైకి సాకులు చెబుతున్నా అమెరికా అసలు ఆంతర్యం వెనిజులా చమురుపై పట్టును సాధించడమేనని అందరికీ తెలిసిన విషయమము

## ఘనంగా సావిత్రి బాయి పూలే 195 వ జయంతి వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . (నంది పత్రిక ):**మోడల్ ప్రైమరీ స్కూల్, రాయమాల్పురం పాఠశాలలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త ఐనా సావిత్రి బాయి పూలే జయంతి కి ఆమె పటానికి ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ నాయక్ పూలమాల వేసి ప్రసంగిస్తూ తనభర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేశారని, స్త్రీల విద్యావ్యాప్తికి కృషి చేసి మంచి ఉపాధ్యాయురాలిగా పేరు పొందారని తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కందుకూరి పురస్కార గ్రహీత శంభు ప్రసాద్ మాట్లాడుతూ1850 లో వితంతువులకు శిరోమండలం చేయడం తీవ్రంగా ఖండించి క్షురకుల చేత పెద్దయెత్తున సమ్మె చెపించారని, ఇలా మంచి ఉపాధ్యాయురాలిగా సామాజిక విప్లవ కారిణిగా పేరు పొందారని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబయ్య అనంత లక్ష్మి సుజాత సత్యవతమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవాడలో ఐఏఎస్ అధికారి భార్య అనుమానాస్పద మృతి!

ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారి జి.కె.కిశోర్ కుమార్ భార్య సత్య దీపిక (42) విజయవాడలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కిడ్నీ సమస్య, గొంతు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆమె, ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జనవరి 3న అర్ధరాత్రి దాటాక 1:20 గంటల సమయంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై మృతురాలి సోదరి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఏపీ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కిషోర్ కుమార్ కుటుంబం విజయవాడ మొగల్రాజపురంలో నివసిస్తోంది. సత్య దీపికకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమె డిసెంబరు 24 నుంచి 27 వరకు కిడ్నీ సమస్యకు చికిత్స తీసుకుని డిశ్చార్జ్ అయ్యారు. మళ్లీ గొంతు ఇన్ఫెక్షన్ రావడంతో డిసెంబరు 31న తిరిగి అదే ఆసుపత్రిలో చేరారు.

# ఇరిగేషన్ పనులపై జర్నలిస్టుల కమిటీతో విచారణకు సిద్ధం

**నేను తప్పు చేసినట్టు నిరూపిస్తే తలదించుకుంటా**
**జిల్లాకు రూ.93 కోట్లు ఎఫ్.డీఆర్ నిధులు వస్తే...నేను సర్వేపల్లిలో రూ. 100 కోట్లు దోచేశానంట**
**వైసీపీ పాలనలో చేసిన అడ్డగోలు దోపిడీ భ్రమల్లో నుంచి బయటకు రాలేకపోతున్న సిగ్గులేని కాకాణి**
**ఒక్క ఇరిగేషన్ లోనే కాదు...అన్ని శాఖల పనుల్లోనూ కాకాణి అండ్ బ్యాచ్ దోపిడీ**
**అడ్డగోలు పనులు చేయడం కోర్టుకు పోయి స్టేలు తెచ్చుకోవడం అలవాటుగా మార్చుకున్న గోవర్ధన్ రెడ్డి**
**తల్లిదండ్రులను దారుణంగా హింసించిన వ్యక్తిని పరామర్శించి పోలీసులపై ఆరోపణలు చేయడానికి సిగ్గుందా**
**నెల్లూరు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**నెల్లూరు చీఫ్ బ్యూరో జనవరి 4నంది పత్రిక** సర్వేపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డితో పాటు సాక్షి పత్రికకు మానవత్వం కరువైపోయాయి ప్రతిపక్షం అంటే మౌనంగా ఉండదు..,విమర్శించాలి..అవి కూడా వాస్తవాలకు దగ్గరగా ఉండాలి కానీ మనిషికి ఉండాల్సిన కనీస లక్షణాలను కోల్పోతే ఎలా...నిత్యం పచ్చిఅబద్ధాల కూతలు కూయడమే పని 40 ఏళ్ల నా రాజకీయ చరిత్రలో కాకాణి లాంటి పనికిమాలిన లక్షణాలు ఉన్న వ్యక్తిని చూడలేదు మొంథా తుఫాన్ నేపథ్యంలో కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా చేపట్టాల్సిన ఇరిగేషన్ పనులకు రూ.93 కోట్ల ఎఫ్.డీ,ఆర్ నిధులు మంజూరు చేశారు కోవూరుకు రూ.20 కోట్లు, కావలికి రూ.19.18 కోట్లు, సర్వేపల్లికి రూ.16.90 కోట్లు, నెల్లూరు రూరల్ కు రూ.12.63 కోట్లు, ఆత్మకూరుకు రూ.10.31 కోట్లు, ఉదయగిరికి రూ.7.26 కోట్లు, వెంకటగిరికి రూ.6 కోట్లు మంజూరయ్యాయి. సర్వేపల్లికి రూ.16.90 కోట్లు మంజూరైతే నేను వంద కోట్లు తినేశానంటూ కాకాణి కూస్తాడు..ఆ కూతలు కూయడానికి నోరెలా వస్తుందో అంటే కావలి, కోవూరుతో పాటు మిగిలిన నియోజకవర్గాలకు కూడా నేను పోయి తినేసిరావాలా కాకాణికి సరే సిగ్గులేదు....కనీసం సాక్షికి అయినా సిగ్గుండాలి కదా మా నియోజకవర్గంలో 316 మంజూరైతే ఇప్పటికి 30 శాతం పనులు కూడా పూర్తికాలేదు..కొన్ని పనులు అసలు ప్రారంభమే కాకపోగా మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయి ఎఫ్.డీ.ఆర్ నిధులకు సంబంధించి ఇప్పటివరకు ఒక్క బిల్లు కూడా చేయకపోయినా వంద కోట్లు దోపిడీ అంటే కాకాణి కూస్తున్నాడు గత ఏడాది సుమారు రూ.13 కోట్లతో 160కి పైగా పనులను రైతుల భాగస్వామ్యంతో చేపట్టాం కాకాణికి రాజకీయలక్షణాలు, సిగ్గు,శరం ఉంటే గత ఏడాది బిల్లులు చేసిన పనుల్లో చేయలేదని ఒక్కటి చూపించాలి పొదలకూరులో కారుకూతలు కూస్తున్న వైసీపీ నేతలకు మా నాయకులు సవాల్ విసిరితే పత్తా లేకుండా పోయారు పని చేయకుండా సర్వేపల్లి నియోజకవర్గంలో ఒక్క బిల్లు చేసివున్నా నేను సిగ్గుతో తలదించుకుంటా కాకాణి తాను సర్వేపల్లికే అధ్యక్షుడిని కాదు,,జిల్లా అధ్యక్షుడిని అని నిరూపించుకోవాలంటే పనులు చేయకుండానే బిల్లులు ఎక్కడ చేసుకున్నామో చూపాలి మొంథా తుఫాన్ ప్రభావంతో సర్వేపల్లి నియోజకవర్గంలోని టీపీగూడూరు, ముత్తుకూరు, వెంకటాచలంలో జిల్లాలోనే అత్యధిక వర్షపాతం నమోదైంది..ఇక్కడ మంజూరైన నిధులు రూ.16.90 కోట్లు మాత్రమే 2021 డిసెంబర్ 12న జిల్లాలో ఎఫ్.డీ.ఆర్ పనుల కింద కాకాణి రూ.232 కోట్లు మంజూరు చేయించుకున్నాడు అసలు జిల్లాలో వర్షమే లేదు..కేవలం సోమశిల జలాశయానికి మాత్రమే వరద వచ్చింది.. వరద ప్రవాహం మొత్తం పెన్నానదిలో నుంచి సముద్రంలో కలిసిపోయింది...సర్వేపల్లి, కృష్ణపట్నం, వల్లూరు కాలువలకు చుక్క వరద రాలేదు అయినా ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 474 పనులకు గాను రూ.47.89 కోట్లు మంజూరు చేయించుకున్నాడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిన పనులపై జర్నలిస్టు కమిటీతో విచారణ జరిపించేందుకు నేను సిద్ధం కాకాణి గోవర్ధన్ రెడ్డి చెప్పిన వాళ్లను కూడా కమిటీలో నియమించుకోవచ్చు గత 18 నెలల మా పాలనలో ఒక్క పనిని అయినా చేయకుండా బిల్లు చేసుకోవుంటే నిరూపించమనండి మేం ఒక్క తప్పు చేసినట్టు నిరూపించినా తల దించుకుంటా అదే సమయంలో 2021లో మంజూరైన రూ.47.89 కోట్లలో ఎన్ని పనులను చేయకుండా బిల్లులు చేసుకున్నారో చూపిస్తాం షట్టర్లు బిగించకుండానే ఒకటికి మూడు సార్లు బిగించినట్టు చూపి శ్రీధర్ ఇంజనీరింగ్ కంపెనీ పేరుతో రూ.9 కోట్లు బిల్లులు చేసుకున్నారు ఎన్నికలకు కొన్ని నెలల ముందు ప్యాకేజీల పేరుతో రూ.18.50 కోట్లు విలువైన పనులు చేయకుండానే బిల్లులు చేసుకునేందుకు ప్రయత్నించి అడ్డంగా దొరికిపోయిన సిగ్గులేనోడు కాకాణి సీఈ తిరస్కరించిన ఐదు ప్యాకేజీలను అప్పటి ఎస్ఈ కృష్ణమోహన్ సహకారంతో పెట్టించుకుని బిల్లులు చేసుకోవాలని చూశాడు..కృష్ణమోహన్ రిటైరైపోయినా చేసిన పాపాలకు శిక్ష నుంచి తప్పించుకోలేడు నేను జిల్లా మీడియాను స్వయంగా తీసుకెళ్లి పొట్టేళ్ల కాలువతో పాటు అక్కంపేట చెరువులను చూపించాను..అక్కడ పనులు జరిగిన ఆనవాళ్లే లేకపోవడం చూసి అందరూ ఆశ్చర్యపోయారు వైసీపీ పాలనలో ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే ఇరిగేషన్ పనుల్లో కాకాణి అండ్ బ్యాచ్ రూ.150కి పైగా కోట్లు దోచుకుంది ఇరిగేషన్ పనుల్లోనే కాదు...మిగిలిన శాఖల పరిధిలోనూ కాకాణి దోపిడీ యథేచ్ఛగా జరిగింది సర్వేపల్లి నియోజకవర్గానికి నుడా నిధులు రూ.30 కోట్లు మంజూరు చేయించాడుఒక్క చవిటి కాలువ కడితే డ్వామా నిధులకు అదే చూపిస్తారు...నుడా నిధులకే అదే కాలువ..చివరకు ఎంపీపీ నిధులకు కూడా అదే కాలువ చూపించారు అడ్డమైన పనులు చేసి విచారణలో దొరికిపోవడం, కోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చుకోవడం కాకాణికి అలవాటుగా మారిపోయింది ప్రజా సమస్యలపై మాట్లాడే హక్కు ఎవరికైనా ఉంటుంది. ఇటీవల జిల్లాల పునర్విభజన జరిగినప్పుడు నేను నేరుగా ప్రభుత్వానికి లేఖ రాశా మొదటి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ తో జిల్లాకు జరిగే నష్టాన్ని సీఎంఓతో పాటు కేబినెట్ సబ్ కమిటీ దృష్టికి తీసుకెళ్లాను...మొదటి లేఖను మీడియాకు రిలీజ్ చేశాం..రెండో సారి సవివరంగా పంపిన లేఖను మాత్రం విడుదల చేయలేదు కాకాణి మాదిరిగా ఎదవ కూతలు కూసేందుకు మేం రాజకీయాల్లోకి రాలేదు...అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే పనిచేస్తుంటాం సర్వేపల్లి నియోజకవర్గంలో ఇరిగేషన్ పనులే చేయొద్దని కాకాణి చెబుతాడా.. కాకాణి లాంటి సిగ్గులేని వ్యక్తులను జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పెట్టిన జగన్మోహన్ రెడ్డిని అనాలి వెంకటాచలం మండలం ఇడిమేపల్లిలో గురవయ్య అనే వ్యక్తి తన భార్య, అత్త, బావమరుదలతో కలిసి తల్లిదండ్రులపై దాడికి పాల్పడ్డాడు కన్నతల్లిని వివస్త్రను చేసి రోడ్డుపై వేసి దారుణంగా కొట్టారు...సొంత బిడ్డే అత్తింటి వారితో కలిసి అమానుషంగా కొట్టారని కన్న తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఆ గురవయ్యను సీఐ కొట్టాడని కాకాణి నోటికొచ్చినట్టు మాట్లాడాడు..నిత్యం పోలీసులను బెదిరించడమే పనిగా పెట్టుకున్నాడు కండీషన్ బెయిల్ పై బయట తిరుగుతూ కాకాణి కూస్తున్న కూతలేంటివైసీపీ నాయకులు పోలీసులంటే భయం లేకుండా ప్రవర్తిస్తున్నారు మా ప్రభుత్వం అధికారంలో ఉంటే కూడా మా ఫ్లెక్సీలు ధ్వంసం చేసి రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు ఒక రోజు శివుడికే శతగోపం పెట్టానని మాట్లాడాడు. శివాలయం భూములను నేను రూ.కోటికి అమ్ముకున్నానంట ఆలయ కమిటీ మీడియా ముందుకు వచ్చి కాకాణి అబద్ధాల బండారాన్ని బయటపెట్టింది. శివాలయానికి సంబంధించిన 48 సెంట్లను ఏ విధంగా వాడుకున్నామో ఆధారాలతో సహా చూపించింది నేను శివాలయం భూమిని అమ్ముకున్నానని అడ్డంగా మాట్లాడిన తర్వాత మా కుటుంబం రూ.70 కోట్లకు పైగా విలువైన 14.5 ఎకరాల భూములను హైస్కూళ్లు, ఆస్పత్రి, కాలనీల నిర్మాణానికి ఇచ్చామని వెల్లడించాను నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో రెండు హై స్కూళ్లు, ఒక ఆస్పత్రి, ఒక మిక్సెడ్ కాలనీ, వరిగొండలో ఎస్టీ కాలనీకి భూములిచ్చాం అయినా కాకాణికి సిగ్గులేదు...నిత్యం శివాలయం భూములని నోటికొచ్చినట్టు కూస్తాడు

**కాకాణిది అత్యంత దుర్మార్గమైన బతుకు** 2016లో నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నాయంటూ నకిలీ పత్రాలు తయారుచేయించాడు ఇప్పుడేమో కోర్టులో తనకు తెలియదని, ఎవరో చెబితే నమ్మి ఆరోపణలు చేశానని అఫిడవిట్ ఫైల్ చేసిన కాకాణిది ఒక బతుకా ఈయన మళ్లీ పెద్ద చదవరంట...పీహెచ్డీ, వంకాయ పులుసు...దేనీకి ఆయన చదువు నిత్యం అవినీతి బురదలో పొర్లాడే కాకాణి ఆ మకిలిని మాపై చల్లితే తుడుచుకుంటూ కూర్చువాలా ప్రజా ఉద్యమంపైకి హిజ్రాలను దాడికి ఉసిగొల్పిన చేత కాని వ్యక్తి కాకాణి అక్రమ మైనింగ్ లో రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయి రెండు నెలలు కనిపించకుండా పారిపోయాడు అడ్డగోలు మాటలతో ఇప్పుడు మళ్లీ అదే బాటలో నడుస్తున్నాడు కాకాణికి సిగ్గుంటే మా కుటుంబానికి ఆయన చెప్పిన 1000 కోట్లు ఎక్కడ ఉన్నాయో చూపించాలి....ప్రభుత్వం వచ్చిన మొదట్లో చెప్పిన రూ.100 కోట్లు, ఇప్పుడు చెబుతున్న నెలకు రూ.20 కోట్లు, రూ.30 కోట్లు ఎక్కడున్నాయో చెప్పాలి వాడెవడో ఫోన్ పేలో డబ్బులు వేయించుకుంటే నేను రూ.100 కోట్లు దోచుకున్నానంట...ఏం కర్మయ్యా ఇది మనిషికి ఉండాల్సిన లక్షణాలు ఒక్కటి కూడా కాకాణిలో కనిపించడం లేదు వైసీపీ హయాంలో కృష్ణపట్నం పోర్టు వద్ద ఏర్పాటు చేసిన టోల్ గేట్ ఘటనపై పోలీసు విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయిరూ.70 లక్షలు నేరుగా కాకాణి కుటుంబసభ్యుల బ్యాంకు ఖాతాలోకి జమ అయ్యాయని విచారణలో తేలిందిదానికి సమాధానం చెప్పడు కానీ..నేను, నా కొడుకు వందల కోట్లు దోచుకుంటున్నామంట ఏదైనా గ్రామంలో బేస్మెంట్లలోకి ఎవరైనా ట్రాక్టర్ తో నాలుగు ట్రిప్పులు మట్టి తోలుకుంటే సోమిరెడ్డికి రూ.100 కోట్లు అనడానికి సిగ్గుండబళ్లేదా2024 ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే కొన్ని గంటల ముందు తన అల్లుడిని ఊరిబిండి ప్రభాకర్ రెడ్డికి చెందిన కంపెనీలో సీఈఓగా చేర్పిస్తాడు..రాత్రికి రాత్రే ఆ కంపెనీకి రామదాసుకండ్రిగలో 57 ఎకరాలు ధారాదత్తం చేశాడు రోజూ ప్రెస్ మీట్లు పెట్టే కాకాణికి సిగ్గుంటే రామదాసుకండ్రిగ భూములపై మీడియాకు సమాధానం చెప్పాలి వందల ఎకరాలున్న కోటీశ్వరులు, ఇన్ కం ట్యాక్స్ చెల్లించే వారికి పొదలకూరు మండలం మరుపూరులో 57 ఎకరాల భూములను సంతర్పణ చేశాడు కొమ్మలపూడిలో జాతీయ రహదారి పక్కనే ఉన్న 19.70 ఎకరాల విలువైన భూముల రికార్డులు మార్పించేశాడు సూరాయపాళెంలో 36 ఎకరాలు, ఆల్తుర్తిలో 100 ఎకరాల విషయంలో అక్రమాలకు పాల్పడ్డాడు తిరుమలమ్మపాళెం హైలెవల్ బ్రిడ్జి పనులను అడ్డుకున్నాడు..దేగపూడి-బండేపల్లి కాలువ, సోమశిల దక్షిణ కాలువ పనులదీ అదే పరిస్థితి కాకాణి అడ్డగోలు కూతలు తప్ప మా రాజకీయ జీవితంలో ఏ రోజూ ఒక మాట అనిపించుకోలేదు..వావిలేటిపాడులో 4.20 ఎకరాల దళితుల భూములను ఆక్రమించి కంచె వేసుకున్నాడు...మేం ఆ కబ్జాను నిరూపించి ఆ కంచెను పగలగొట్టిన రోజే సిగ్గున్నోడు అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసివుండేవాడు చేసిన దొంగతనాలన్నింటిలో రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయిన కాకాణి నిత్యం నాపై విమర్శలు చేయడం సిగ్గుచేటు జర్నలిస్టుల కమిటీ విచారణకు సిద్దమా



నంది

సోమవారం 05 - 01 -2026

# మాజీ మంత్రివర్యులు డా. మెట్ల సత్యనారాయణ మార్గం అనుసరణీయం...



## కోనసీమ అభివృద్ధికి అనుక్షణం కృషి చేసిన నాయకులు డా.మెట్ల, బాలయోగి.... ఆయన మార్గంలో నడవడం మన బాధ్యత... కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

**అమలాపురం**

మాజీ మంత్రి డా. మెట్ల సత్యనారాయణ మార్గం నేటితరానికి అనుసరణీయం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం మెట్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా అమలాపురంలో నల్ల వంతెన వద్ద ఉన్న మెట్ల సత్యనారాయణ విగ్రహానికి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్,ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు,ఛైర్మన్ సోంబాబు,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి,మెట్ల రమణబాబులతో కల్సి మెట్ల సత్యనారాయణ ఘాట్ వద్ద డా.మెట్ల 84వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండారు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ అజాత శత్రువు, వివాదరహితులు,కోనసీమ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నాయకులు డా. మెట్ల సత్యనారాయణ అని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కోనసీమ ప్రత్యేక జిల్లాగా ఏర్పడాలని, కోనసీమ అభివృద్ధి మండలి పేరుతో అధికారంలో ఉన్నప్పుడు,లేనప్పుడు కూడా నిరంతరాయంగా కృషి చేసిన నాయకుడు డా. మెట్ల సత్యనారాయణ అని ఆయన అన్నారు. ఆయనకు జీ ఎం సీ బాలయోగి, తాము సహకారం అందించామన్నారు. కోనసీమ అంతా ఒక నియోజకవర్గంగా భావించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడానికి పామర్రు – కత్తిపూడి రహదారి, యానాం ఎదుర్లంక వారధి, జాతీయ రహదారిపై రెండు వారధులు, బోడసకుర్రు వారధి కానీ, రైల్వే లైను తీసుకురావడం, అమలాపురంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కానీ అమలాపురం నైసర్గిక స్వరూపం ఈ రూపంలో ఉందనడానికి ఆ మహనీయుల కృషేనని ఆయన అన్నారు. ఒక కుటుంబంలా అందరితో కలసి తనకు ఒక అన్నగా ఉండేవారని, వైద్యారోగ్య శాఖా మంత్రిగా, సహకార శాఖా మంత్రిగా ప్రతీ నియోజవర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆయన జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం అదృష్టమన్నారు.



# రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది...

## రాజవరం - పొదాలాడ రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.... రూ.3.90 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు...



**కొత్తపేట చీఫ్ బ్యూరో జనవరి 4 నంది పత్రిక** ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పనిచేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రహదారులను అభివృద్ధి చేయడం జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం రూ.3.90కోట్ల రాష్ట్ర హైవే ప్లాన్ నిధులతో నిర్మించనున్న రాజవరం – పొదాలాడ రహదారి అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బొబ్బర్లంక , వద్దిపర్రు రహదారి గుంతలతో అధ్వాన్నంగా ఉందని మరమ్మతుల నిమిత్తం రూ. 70లక్షలు మంజూరు అయ్యాయని, జీవో రావాల్సి ఉందన్నారు.అయినా కాంట్రాక్టరు ను తాను స్వయంగా సంక్రాంతి పండుగ లోపు మరమ్మతులు చేయమని కోరారని, వారు పనులు మొదలుపెట్టారని అన్నారు. ఈ రహదారిని వెడల్పు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రహదారి వెడల్పు చేయడానికి రూ.35 కోట్ల సెంట్రల్ రోడ్ ఫండ్ నిధుల కోసం కూడా ప్రయత్నిస్తున్నట్లు, త్వరలో మంజూరు అయ్యే అవకాశం ఉందన్నారు. ఆత్రేయపురం ప్రాంతాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు ఈనెల 11,12,13 తేదీల్లో నిర్వహించనున్న ఆత్రేయపురం ఉత్సవాలు, డ్రాగన్ పడవ పోటీలు, ఈత పోటీలు, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు సమస్యల పరిష్కారమే మీ తొలి ప్రధాన్యత కావాలి





## నూతన జేడీఏ, విద్యుత్ శాఖ ఎస్ఈలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

## ఎమ్మెల్యే సునీతను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జేడీఏ, ఎస్ఈ

## నూతన ఆశావర్కర్లకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే సునీత

**అనంతపురం చీఫ్ బ్యూరో బ్యూరో జనవరి 4 నంది పత్రిక**

రైతు సమస్యల పరిష్కారమే మీ తొలి ప్రధాన్యత కావాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన జేడీఏ, విద్యుత్ శాఖ ఎస్ఈలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా నియమింపబడిన రవి కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ గా నియమింపబడిన మోసెస్ ఎమ్మెల్యేతో మర్యాద పూర్వకంగా రామగిరి మండలం వెంకటాపురంలో భేటి అయ్యారు. అనంతపురం జిల్లాలోని మూడు మండలాల పరిధిలోని వ్యవసాయ పరిస్థితులు, అలాగే శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో ఉన్న మూడు మండలాల్లో విద్యుత్ సమస్యల గురించి చర్చించారు. ప్రధానంగా వ్యవసాయ పరంగా రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. పంటల విషయంలో ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చే విధంగా చొరవ చూపాలన్నారు. రైతులంతా ఒకే రకం పంటలు వేయకుండా ముందస్తుగా అవగాహన కల్పించాలని జేడీఏకు సూచించారు. మరోవైపు రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎస్ఈ మోసెస్ కు చెప్పారు. పెండింగ్ లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల మంజూరు, విద్యుత్ సరఫరా విషయంలో జరుగుతున్న అంతరాయం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. మరోవైపు ఆశా వర్కర్లుగా నియమితులైన వారికి ఎమ్మెల్యే సునీత నియామక పత్రాలు అందజేశారు. రామగిరి మండలం పేరూరు పీ.హెచ్.సి, ఎం.సిపల్లి సచివాలయం పరిధిలో గరిమేకలపల్లి గ్రామానికి చెందిన పూర్ణిమకు, కనగానపల్లి మండలం పీ.హెచ్.సి, సచివాలయం పరిధిలో కనగానపల్లి గ్రామానికి చెందిన సాకే వెన్నెలకు, చెన్నేకొత్తపల్లి మండలం తూముచర్ల గ్రామానికి చెందిన బోయ సంగీతకు నియామక పత్రాలు ఇచ్చారు. గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం విషయంలో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని.. క్షేత్ర స్థాయిలో ఉన్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు...

# 18నెలల్లో సీఎంఆర్ఎఫ్, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా రూ.7.50కోట్లు సాయం చేశాం

## ఇది సీఎం చంద్రబాబుకి పేదల ఆరోగ్యంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత 3మండలాల్లో 37మందికి రూ.32లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**అనంతపురం చీఫ్ బ్యూరో జనవరి 4 నంది పత్రిక** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల్లో 857మందికి ముఖ్యమంత్రి సహాయనిది, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా రూ.7.50కోట్లు సాయం అందించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 37మంది లబ్ధిదారులకు, 32లక్షల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, 2 ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కష్ట సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఎంతో మందికి ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు. ఈ 18నెలల కాలంలో సీఎంఆర్ఎఫ్, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా 857మందికి రూ.7.50కోట్లు మంజూరైనట్టు చెప్పారు. ఇందులో రాప్తాడు నియోజకవర్గంలో 594మందికి రూ.5.08కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. ధర్మవరం నియోజకవర్గంలో 246మందికి రూ.1.70కోట్ల రూపాయల చెక్కులు అందజేశామన్నారు. ఎల్ఓసీ ద్వారా 8మందికి రూ.30లక్షలు, ప్రమాద బీమా ద్వారా మరో 9మందికి రూ.42లక్షల సాయం అందిందన్నారు. పేదల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున వైద్యానికి సాయం చేసిన పరిస్థితి లేదని ఎమ్మెల్యే సునీత అన్నారు...



# దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీల తగ్గింపు ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గొప్ప ఊరట

## ట్రూడౌన్ అమలుతో యూనిట్‌కు 13 పైసలు తగ్గింపుడ వేల కోట్ల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ చీఫ్ బ్యూరో జనవరి 4 నంది పత్రిక** దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఆదివారం నందిగామలోని వారి కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూడ ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కీలకమైన, చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని, ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికల హామీలను మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోందని అన్నారు.గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర కష్టాలు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా విద్యుత్ రంగం అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళ పరిస్థితుల్లోకి నెట్టబడిందని విమర్శించారు. విద్యుత్ అనేది రాజకీయ అస్త్రం కాదని, ప్రజల జీవితాలతో ముడిపడిన కీలక మౌలిక రంగమని పేర్కొన్నారు. అలాంటి రంగాన్ని మూర్ఖపు నిర్ణయాలతో అప్పుల పాలుచేసి, రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చారని ఆరోపించారు.2019లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం నుంచి దిగిపోయే నాటికి రాష్ట్రం మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఉందని గుర్తు చేశారు. అయితే జగన్ రెడ్డి ప్రమాణ స్వీకార రోజున విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని చెప్పి, తన ఐదేళ్ల పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సుమారు రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై మోపారని అన్నారు. విద్యుత్ కోతలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, కమీషన్ల కోసం విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఫలితంగా రూ.1.29 లక్షల కోట్ల అప్పులు మిగిలాయని తెలిపారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు చేపట్టిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టంగా చెప్పారని, అధికారంలోకి వచ్చిన తరువాత వేల కోట్ల రూపాయల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించిందని తెలిపారు. 20192024 కాలానికి సంబంధించి రూ.4,498 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేయాలని ఏపీఈఆర్సీ లేఖ రాసినప్పటికీ, ఆ భారాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైనప్పటి నుంచి తొలిసారి ట్రూడౌన్ ఛార్జీలు నమోదు కావడం కూటమి ప్రభుత్వం చేపడుతున్న విద్యుత్ సంస్కరణల ఫలితమేనని తెలిపారు.ట్రూడౌన్ అమలుతో విద్యుత్ ఛార్జీల్లో యూనిట్‌కు 13 పైసలు తగ్గించడం దేశంలోనే తొలిసారి జరిగిందని చెప్పారు. అలాగే జగన్ రెడ్డి పాలనలో అక్వా రైతుల నుంచి యూనిట్‌కు రూ.3.50 వసూలు చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్‌కు రూ.1.50కి తగ్గిస్తూ రైతులకు భారీ ఊరటనిచ్చిందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, విద్యుత్ రంగంలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు రాష్ట్ర అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తాయని ఆమె స్పష్టం చేశారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com